

RNI NO.TGTEL/25/A5224

జోర్దార్

JORDAR TELUGU DAILY ది తెలుగు దినపత్రిక

అవినీతి అంతం - మా పంతం



కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 286 మంగళవారం, నవంబర్ 03 2026 , పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

ఇంటర్‌లో బోగస్ అర్హతలపై కొరడా..

పాఠశాల విద్యాశాఖలో ఎప్పుడో..?



హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి

ప్రభుత్వ విద్యాశాఖల్లో ఉద్యోగుల విద్యార్హతలపై ఇప్పుడు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇంటర్మీడియట్ విద్యాశాఖలో తప్పుడు విద్యార్హతలతో ఉద్యోగాలు పొందినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై చర్యల ప్రక్రియ మొదలైన నేపథ్యంలో.. పాఠశాల విద్యాశాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది విద్యార్హతలపైనా సమగ్ర పరిశీలన జరపాలనే డిమాండ్ బలపడుతోంది.ఇంటర్మీడియట్ విద్యాశాఖ పరిధిలో ఇటీవల 35 మంది ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల విద్యార్హతలపై చర్యలు తీసుకున్నట్లు వార్తలు వెలువడ్డాయి. ఈ పరిణామంతో పాఠశాల విద్యాశాఖలోనూ ఇలాంటి వ్యవహారాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒక శాఖలో అర్హతలపై తనిఖీలు జరుగుతున్నప్పుడు.. అదే ప్రభుత్వ విద్యా వ్యవస్థలోని మరో విభాగాన్ని పూర్తిగా మినహాయించడం ఎందుకనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

67 మంది అర్హతలపై ఆరా అవసరమా?

ప్రభుత్వ రికార్డుల్లో 67 మంది క్రమబద్ధీకరించిన కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్ల పీజీ అర్హతలు, వారు చదివినట్లు పేర్కొన్న విశ్వవిద్యాలయాలు, స్టడీ సెంటర్ల వివరాలు ఉన్నట్లు సమాచారం. ఇందులో ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యాసంస్థల పేర్లు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో సంబంధిత విద్యా సంవత్సరాల్లో ఆయా సంస్థలకు గుర్తింపు, అనుమతులు ఉన్నాయా? సదరు వ్యక్తులు వాస్తవంగా అక్కడే చదివారా? సమర్పించిన సర్టిఫికెట్లు చెల్లు బాటు అవుతాయా? అనే అంశాలను అధికారికంగా నిర్ధారించాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

పాఠశాల శాఖలోనూ సర్టిఫికెట్ల తనిఖీ చేయాలి

ఉద్యోగ నియామక సమయంలో సమర్పించిన విద్యార్హతలతో పాటు.. సర్వీసులో పదోన్నతులు, ఇంక్రిమెంట్లు, ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించిన అదనపు అర్హతల సర్టిఫికెట్లను కూడా పరిశీలించాలని డిమాండ్ ఉంది. సంబంధిత విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థల నుంచి నేరుగా ధ్రువీకరణ తీసుకుంటేనే అసలు విషయం స్పష్టమవుతుందని అంటున్నారు.

స్టడీ సెంటర్లపై కూడా నిఘా

అనుమతులు లేని స్టడీ సెంటర్ల ద్వారా డిగ్రీలు, పీజీ సర్టిఫికెట్లు పొందినట్లు ఆరోపణలు ఉంటే వాటి మూలాలను కూడా వెలికితీయాలని కోరుతున్నారు. ఆయా సంస్థలకు గుర్తింపు ఎప్పుడు లభించింది? ఏ కోర్సులు నిర్వహించేందుకు అనుమతి ఉంది? సర్టిఫికెట్లు జారీ చేసే అధికారం ఉందా? అనే అంశాలపై దర్యాప్తు చేయాలని సూచిస్తున్నారు. అక్రమాలు నిర్ధారణ అయితే సంబంధిత నిర్వాహకులు, మధ్యవర్తులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ అవసరం

విద్యార్హతలపై ఆరోపణలు వచ్చినంత మాత్రాన ఎవరినీ దోషిగా నిర్ధారించకూడదని.. సంబంధిత ఉద్యోగులకు నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవడంతో పాటు, విశ్వవిద్యాలయాల నుంచి అధికారిక ధ్రువీకరణ పొందిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. తప్పు తేలిన వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని అంటున్నారు.

ఉపాధ్యాయుడి అర్హతే విద్యార్థికి బలం

ఉపాధ్యాయుడు కేవలం ఉద్యోగి కాదని.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే కీలక వ్యక్తి అని విద్యావేత్తలు పేర్కొంటున్నారు. ఉపాధ్యాయుడి విద్యార్హత, విషయ పరిజ్ఞానం, బోధనా సామర్థ్యం నాణ్యమైన విద్యకు పునాది. తప్పుడు అర్హతలతో ఎవరైనా ఉద్యోగం పొందినట్లు తేలితే.. అర్హులైన నిరుద్యోగులకు అన్యాయం జరగడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో ఉన్న నమ్మకానికి దెబ్బ తగిలే అవకాశం ఉంది.


'ఒక్క శాఖ'తో ఆగిపోకూడదంటూ డిమాండ్

అందుకే ఇంటర్మీడియట్ విద్యాశాఖలో ప్రారంభమైన విద్యార్హతల పరిశీలన తరహాలోనే పాఠశాల విద్యాశాఖలోనూ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ధ్రువీకరణ కార్యక్రమం చేపట్టాలని డిమాండ్ పెరుగుతోంది. నియామక సమయంలో సమర్పించిన ప్రతి సర్టిఫికెట్‌తో పాటు.. తర్వాత సర్వీసులో ఉపయోగించిన విద్యార్హతలను కూడా పరిశీలిస్తేనే వ్యవస్థపై పూర్తి నమ్మకం ఏర్పడుతుందని అంటున్నారు.

ఆక్రమణలు తేలినా..

ఆలయ భూములు స్వాధీనం కాలేదా?

- కోర్టు తీర్పులు అనుకూలంగా వచ్చినా చర్యల్లో జాప్యం..
- కోట్ల విలువైన స్థలాలు ఇంకా కబ్జాదారుల చెంతనే



జగిత్యాల జోర్దార్ నిఘా విభాగం

ఉమ్మడి జిల్లాలో ఆలయాలు, గోశాలలకు చెందిన భూముల పరిరక్షణపై దేవాదాయ శాఖ తీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆక్రమణలు జరిగాయని గుర్తించి న్యాయస్థానాలను ఆశ్రయించిన అధికారులు. కేసుల్లో అనుకూల తీర్పులు వచ్చిన తర్వాత మాత్రం భూములను తిరిగి స్వాధీనం చేసుకునే విషయంలో వేగంగా స్పందించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఫలితంగా కోట్లాది రూపాయల విలువైన ఆలయ భూములు ఇప్పటికీ ఆధీనంలోనే ఉన్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.

నాలుగు జిల్లాలు.. ఐదు ఆలయాలకు సంబంధించిన వివాదాలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల పరిధిలోని పలు ఆలయాల భూములు ఆక్రమణలకు గురైనట్లు దేవాదాయ శాఖ గుర్తించింది. ఆయా భూములపై దశాబ్దాలుగా న్యాయపోరాటం సాగించి అనుకూల తీర్పులు పొందినా.. క్షేత్రస్థాయిలో భూములను పూర్తిస్థాయిలో స్వాధీనం చేసుకోవడంలో జాప్యం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.రాజన్న సిరిసిల్లలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవస్థానానికి సర్వే నంబరు 1578లో 116 ఎకరాల భూమి ఉంది. ఇందులో కొంత భూమిపై 22 మంది ఆక్రమణకు పాల్పడ్డారంటూ దేవాదాయ శాఖ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. 2006లో డీసీ కోర్టులో అనుకూల తీర్పు రాగా, 2009లో ఆర్జేసీ కోర్టు కూడా దానిని సమర్థించింది. అనంతరం వ్యవహారం హైకోర్టుకు వెళ్లింది. చివరకు కింది కోర్టుల తీర్పులో జోక్యం చేసుకునే అవకాశం లేదని హైకోర్టు తుది తీర్పు ఇచ్చినా.. భూముల స్వాధీనంపై మాత్రం ప్రశ్నలు కొనసాగుతున్నాయి.జమ్మికుంటలోని విశ్వేశ్వరాలయానికి చెందిన సర్వే నంబర్లు 661, 662, 663లో మొత్తం 9 ఎకరాల భూమి ఉంది. అందులో 928 గజాల స్థలాన్ని 15 మంది ఆక్రమించారంటూ 2002లో కేసు దాఖలైంది. అదే ఏడాది దేవాదాయ శాఖకు అనుకూలంగా తీర్పు వచ్చింది.జగిత్యాల శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించిన భూముల్లో 32 గుంటలతో పాటు 53 గజాల స్థలం ఆక్రమణకు గురైనట్లు గుర్తించి 2006లో కేసు వేశారు. ఏడాది తర్వాత ఆక్రమణదారులకు వ్యతిరేకంగా తీర్పు వెలువడింది.హుజూరాబాద్‌లోని హనుమాన్ ఆలయానికి సర్వే నంబరు 2504లో ఉన్న 1.14 ఎకరాల భూమిలో సుమారు ఎకరం మేర ఆక్రమణకు గురైనట్లు అధికారులు గుర్తించారు. 14 మందిపై 1990లోనే కేసు నమోదు చేయగా.. 2006లో దేవాదాయ శాఖకు అనుకూలంగా తీర్పు వచ్చింది.పెద్దపల్లిలోని గోశాలకు సర్వే నంబరు 100లో 8.32 ఎకరాలు, సర్వే నంబరు 525లో మరో 2 ఎకరాల భూమి ఉంది. వీటిలో 9.15 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు గుర్తించి 2002లో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నాలుగేళ్ల విచారణ అనంతరం 2006లో ఆ భూములు గోశాలకు చెందినవేనని కోర్టు స్పష్టం చేసింది.

తీర్పులు వచ్చాయి.. భూములు మాత్రం దక్కలేదా?


ఆక్రమణలపై కేసులు వేసి కోర్టుల్లో విజయం సాధించినా, ఆ తర్వాతి దశలో భూములను స్వాధీనం చేసుకోవడం, హద్దులు ఏర్పాటు చేయడం, రికార్డులను పరిరక్షించడం వంటి చర్యలు ఎంతవరకు జరిగాయన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కోట్ల విలువైన భూములు కావడంతో వీటిపై నిరంతర పర్యవేక్షణ అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన శాఖ.. ఆక్రమణ జరిగిన తర్వాత కోర్టుల చుట్టూ తిరిగి, తీర్పులు వచ్చినా తదుపరి చర్యల్లో జాప్యం చేస్తోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే కోర్టుల్లో తేలిన భూముల విషయంలోనైనా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని స్వాధీనం చేసుకోవాలని భక్తులు, ధార్మిక వర్గాలు కోరుతున్నాయి.

ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు

ఆలయ భూములకు సంబంధించిన వివాదాలు, కోర్టు కేసుల వివరాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సుప్రియ తెలిపారు. దేవస్థానాలకు చెందిన ఒక్క అంగుళం భూమిని కూడా వదిలే ప్రసక్తి లేదని, ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

దేవాదాయ శాఖలో 'సలహా'కు మించి పెత్తనం?

- ఆలయాల నిర్మాణాల నుంచి పోస్టింగుల వరకు జోక్యంపై ఆరోపణలు.. స్థపతులు, అధికారుల పాత్రపై చర్చ



హైదరాబాద్ జోర్దార్ నిఘా విభాగం

దేవాదాయ శాఖలో సలహాదారు వ్యవహారశైలిపై ఉద్యోగులు, ఆలయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతున్నది. శాఖకు ప్రస్తుతం ప్రత్యేక మంత్రి లేకపోవడం, ముఖ్యమంత్రి వద్దే శాఖ బాధ్యతలు ఉండటంతో సలహాదారు కీలక వ్యవహారాల్లో తనదైన ముద్ర వేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఆలయాల పునరుద్ధరణ, నిర్మాణ పనులు, వేదపండితుల నియామకాలు, పోస్టింగుల విషయంలో ఆయన జోక్యం పరిమితులు దాటుతున్నదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇటీవల ఉత్తర తెలంగాణలోని ఓ ఆలయ పునరుద్ధరణ పనులపై జరిగిన సమీక్షలో శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత సాంకేతిక సిబ్బంది ఉన్నప్పటికీ సలహాదారే ప్రధానంగా సూచనలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో అసలు ఆలయ నిర్మాణాల విషయంలో సాంకేతిక నిర్ణయాలు తీసుకోవాల్సిన స్థపతులు, ఇంజినీర్ల పాత్ర ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆగమ, శిల్ప, నిర్మాణ సంప్రదాయాలకు అనుగుణంగా పనులు సాగాల్సిన చోట ఇతరుల జోక్యం పెరగడం వల్ల ఆలయాల ప్రాచీన వైభవానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ధార్మిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

కోట్ల పనులపై ఎవరి నిర్ణయం?

బాసర, భద్రాచలం, వేములవాడ, కాళేశ్వరం, జోగుళాంబ తదితర ప్రముఖ ఆలయాల్లో పునరుద్ధరణ, అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో నిర్ణయాధికారం ఎవరికి ఉండాలన్నది చర్చనీయాంశంగా మారింది. ఆలయ నిర్మాణాల్లో అనుభవం ఉన్న శాఖ స్థపతులు, ఇంజినీర్లను పక్కనపెట్టి కాంట్రాక్టర్లు, ఆర్కిటెక్ట్‌లతో నేరుగా చర్చలు జరుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తనకు అనుకూలంగా ఉన్నవారికి పనులు అప్పగిస్తున్నారనే ప్రచారంపైనా స్పష్టత రావాల్సి ఉంది.

వేదపండితుల పోస్టింగులపై ఆరోపణలు

ఇటీవల జరిగిన వేదపండితుల పోస్టింగుల విషయంలోనూ పెద్దఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని పోస్టులకు భారీ మొత్తాల్లో లావాదేవీలు జరిగాయన్న ప్రచారం దేవాదాయ శాఖలో కలకలం రేపుతోంది. హైదరాబాద్‌లో వేదపాఠశాల నిర్వహిస్తున్న ఓ వ్యక్తితో సలహాదారుకు ఉన్న సాన్నిహిత్యం కారణంగానే నియామకాలు, పోస్టింగుల్లో ఆయన ప్రభావం చూపారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

వేదపాఠశాలలకు నిధుల్లో తేడాలా?

వేదపాఠశాలలకు నిధుల కేటాయింపులోనూ అసమానతలపై ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కొన్ని సంస్థలకు లక్షల రూపాయల్లో సహాయం అందుతుండగా, తెలంగాణలోని మరికొన్ని వేదపాఠశాలలకు స్వల్ప మొత్తాలకే పరిమితం చేశారనే విమర్శలు ఉన్నాయి. నిధుల మంజూరులో అనుసరించిన ప్రమాణాలు, లబ్ధిదారుల ఎంపిక, ఆర్థిక లావాదేవీలపై ప్రభుత్వం సమగ్రంగా వివరాలువెల్లడించాల్సినఅవసరం ఉందని నిర్వాహకులు కోరుతున్నారు.

స్థపతులు ఉన్నా.. నిర్ణయాలు మరెక్కడ?

ఆలయాల నిర్మాణం, పునరుద్ధరణలో శాస్త్రీయ, సాంకేతిక ప్రమాణాలను పర్యవేక్షించేందుకు దేవాదాయ శాఖలో స్థపతులు, ఇంజినీరింగ్ విభాగం ఉన్నప్పటికీ వారికి తగిన ప్రాధాన్యం దక్కడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఆలయ నిర్మాణాల్లో ఆగమ సంప్రదాయాలు, చారిత్రక నిర్మాణ శైలి, స్థానిక ప్రత్యేకతలు కాపాడటం అత్యంత కీలకమని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సాంకేతిక విభాగాలను పక్కనపెట్టి నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

సలహాదారు పాత్రపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

దేవాదాయ శాఖలో సలహాదారు పదవికి ఉన్న అధికార పరిధి ఏమిటి? ఏ అంశాల్లో ఆయన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది? ఆలయ నిర్మాణ పనుల్లో ఆయనకు ఉన్న అధికారిక బాధ్యతలేంటి? పోస్టింగులు, నిధుల కేటాయింపుల్లో ఆయన పాత్ర ఎంతవరకు ఉంది? అనే ప్రశ్నలకు ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఉద్యోగ సంఘాలు, ధార్మిక వర్గాలు కోరుతున్నాయి. వేల కోట్ల విలువైన ఆలయ అభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో నిర్ణయ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, ఆరోపణలపై స్వతంత్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

అమిత్ షా.. తెలంగాణకు ఇచ్చిన నిధులెన్ని?: మంత్రి పొన్నం సూటి ప్రశ్న



హైదరాబాద్: నగరంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడానికే పరిమితమైందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్‌పై అనేక ఆరోపణలు చేసిన అమిత్ షా.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన హామీలపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులెన్ని, రాష్ట్రం నుంచి వసూలు చేస్తున్న పన్నులెన్నో చెప్పాలని నిలదీశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై తాము చర్చకు సిద్ధమని, బీజేపీ ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు నెలవారీ పింఛన్లు, ఉచిత విద్యుత్, ప్రతి ఇంటికి రూ.15 లక్షలు ఇస్తామన్న హామీ ఏమైందని కేంద్ర హోంమంత్రిని ప్రశ్నించారు. పెట్రోల్ ధరను రూ.50కి తగ్గిస్తామన్న హామీ గుర్తులేదా? అంటూ నిలదీశారు.ఈ సందర్భంగా తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన కరవు దృష్ట్యా కేంద్రం తక్షణమే సహాయం చేయాలని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు. దేశంలో 12 ఏళ్ల పాలనలో బీజేపీ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించిందని పేర్కొన్నారు. అయితే, కాంగ్రెస్ మాత్రం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తోందని స్పష్టం చేశారు.

చూటూరులో వైఎస్సార్‌సీపీకి ఎదురుదెబ్బ



■ జనసేనలో చేరిన 80 కుటుంబాలు

ఏపీ స్టేట్ జోర్దార్ బ్యూరో చింతూరు:చింతూరు మండలం చూటూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. వైఎస్సార్‌సీపీ జెడ్పీటీసీ అభ్యర్థి అమల సొంత గ్రామానికి చెందిన సుమారు 80 కుటుంబాలు ఆ పార్టీని వీడి జనసేన పార్టీలో చేరాయి.పాయం నాగరాజు, పాయం వినోద్, కొత్తపల్లి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో, జనసేన జెడ్పీటీసీ అభ్యర్థి తీగల కవిత సారథ్యంలో ఈ చేరికల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ..

ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి చేస్తున్న కృషి, తీసుకుంటున్న నిర్ణయాలకు ఆకర్షితులై జనసేనలో చేరినట్లు తెలిపారు.

ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి జనసేన నాయకత్వంతోనే సాధ్యమని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ నాయకులు కాకి స్వామి, రాగల సురేష్, బేడే సతీష్, మిడియం రమణమ్మ, మల్లిపూడి సతీష్, పయ్యాల ప్రవీణ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి
మరో విద్యార్థికి తీవ్ర గాయాలు

మొగుళ్లపల్లి,జోర్దార్ ప్రతినిధి:మొగుళ్లపల్లి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని విషాదం నింపింది. కొరికిశాల, బద్దంపల్లి గ్రామాలకు చెందిన ఇద్దరు బీటెక్ విద్యార్థులు బైక్‌పై వెళ్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన మరో బైక్ ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో కొరికిశాల గ్రామ మాజీ సర్పంచ్ దానబోయిన రాములు కుమారుడు జశ్వంత్ అక్కడికక్కడే మృతి చెందగా,బద్దంపల్లికి చెందిన జిల్లెల రాహుల్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనతో రెండు గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న మాజీ స్పీకర్ మధుసూదనాచారి,మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హైదరాబాద్‌లో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కొరికిశాల సర్పంచ్ అల్లే విజయ సాంబయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



మొక్కజొన్న విక్రయించి నెలలు గడుస్తున్నా అందని డబ్బులు

■ గ్రీవెన్స్‌లో రెండుసార్లు అర్జీ పెట్టినా ఫలితం లేదంటున్న రైతు

మొగుళ్లపల్లి,జోర్దార్ ప్రతినిధి:మొక్కజొన్న పంట విక్రయించి నెలలు గడుస్తున్నా డబ్బులు ఖాతాలో జమ కావడం లేదని పిడిసిల్ల గ్రామానికి చెందిన రైతు ఎడ్డే సంతోష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. మే 25న చిట్యాల మార్కెట్ యార్డులో సొసైటీ, మార్క్‌ఫెడ్ ద్వారా 25 బస్తాల మొక్కజొన్న విక్రయించినట్లు తెలిపారు.

అప్పటి నుంచి డబ్బుల కోసం చిట్యాల సొసైటీ, వరంగల్ మార్క్‌ఫెడ్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదన్నారు. సోమవారం మొగుళ్లపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో రెండోసారి అర్జీ సమర్పించినట్లు పేర్కొన్నారు. అధికారులు స్పందించి తన మొక్కజొన్న డబ్బులు వెంటనే ఖాతాలో జమ చేయాలని, లేనిపక్షంలో ధాన్యం బస్తాలైనా తిరిగి ఇప్పించాలని కోరారు.



అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

■ దొడ్డి కిష్టయ్య

భూపాలపల్లి,జోర్దార్ ప్రతినిధి:చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో సంఘం 50వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచి చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య మాట్లాడుతూ, భారత రాజ్యాంగ గొప్పతనాన్ని, అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు.

ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని వాటి సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వినాయక మెడికల్ షాపును ఎస్ఐ అమూల్య, డ్రగ్ ఇన్స్పెక్టర్ పావని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మందుల కొనుగోలు, విక్రయాలకు సంబంధించిన బిల్లులు, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని షాపు నిర్వాహకులకు సూచించారు. వైద్య వ్యర్థాలను నిబంధనల ప్రకారం మాత్రమే తొలగించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పని సరిగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు



డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా విద్యనభ్యసించిన అధ్యాపకులు అర్హులే!
ప్రభుత్వ రికార్డులు,గత నియామకాలు,పదోన్నతులే ఇందుకు నిదర్శనం!

■ విద్యార్హతలను నిరూపించుకున్న 2023 రెగ్యులరైజ్డ్ జూనియర్ లెక్చరర్ల ప్రొబేషన్ డిక్లరేషన్ తక్షణమే చేపట్టాలి

డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా ఇతర రాష్ట్రాల విశ్వవిద్యాలయాల్లో విద్యనభ్యసించినంత మాత్రాన అధ్యాపకులు అనర్హులు కాదని, సంబంధిత కాలంలో అమలులో ఉన్న UGC నిబంధనలు, విశ్వవిద్యాలయాల గుర్తింపు, కోర్సుల అనుమతులు, ప్రభుత్వ రికార్డులు, గతంలో జరిగిన నియామకాలు, పదోన్నతుల ఆధారంగా తమ విద్యార్హతలను నిరూపించుకున్న అధ్యాపకులు అర్హులేనని తెలంగాణ ప్రభుత్వ లెక్చరర్ల సంఘం (TGLA) రాష్ట్ర అధ్యక్షులు యారా కుమార స్వామి, రాష్ట్ర కార్యదర్శి P. రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.

2023లో క్రమబద్ధీకరించబడిన ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల ప్రొబేషన్ డిక్లరేషన్ విషయంలో డిస్టెన్స్ ఎడ్యుకేషన్ విద్యార్హతలపై అనవసరమైన సందేహాలు వ్యక్తం చేయడం సరికాదని వారు పేర్కొన్నారు.

డిస్టెన్స్ విద్యార్హతలకు ప్రభుత్వ స్థాయిలోనే గుర్తింపు ఉంది

2013కు ముందు ఇతర రాష్ట్రాల విశ్వవిద్యాలయాల్లో డిస్టెన్స్ మోడ్‌లో విద్యనభ్యసించిన అభ్యర్థుల అర్హతలను అప్పట్లో అమలులో ఉన్న UGC నిబంధనలు, విశ్వవిద్యాలయాల గుర్తింపు, కోర్సుల అనుమతుల ఆధారంగా ఉన్నత విద్యా మండలి పరిశీలించినట్లు సంఘం పేర్కొంది. ఆ పరిశీలన, ప్రభుత్వ నిర్ణయాల ఆధారంగానే అర్హులైన అధ్యాపకులు క్రమబద్ధీకరణ పొందారని తెలిపింది.

అంతేకాకుండా, 2022లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన జూనియర్ లెక్చరర్ల నియామక నోటిఫికేషన్‌లో కూడా 2013కు ముందు డిస్టెన్స్ మోడ్‌లో విద్యనభ్యసించిన అభ్యర్థుల అర్హతలకు సంబంధించి నిబంధనలు స్పష్టంగా ఉన్నాయని సంఘం గుర్తుచేసింది. కేవలం ఇతర రాష్ట్రాల్లో చదివారనే కారణంతో వారి విద్యార్హతలను తిరస్కరించడం న్యాయసమ్మతం కాదు.

మన శాఖలోనే గతంలో ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి

డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా విద్యనభ్యసించిన పలువురు అధ్యాపకులు గతంలో జూనియర్ లెక్చరర్లుగా, లైబ్రేరియన్లుగా నియమితులై, తదుపరి ప్రిన్సిపాళ్లుగా, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారులుగా పదోన్నతులు పొంది బాధ్యతలు నిర్వహించారు. ఈ నియామకాలు, పదోన్నతులకు సంబంధించిన ప్రభుత్వ రికార్డులు, సర్వీస్ రికార్డులు అందుబాటులో ఉన్నాయి. ఇవి గతంలో శాఖ అనుసరించిన విధానాలకు ముఖ్యమైన ఆధారాలని సంఘం పేర్కొంది.

2023 క్రమబద్ధీకరణకు ముందు కూడా విద్యార్హతల పరిశీలన జరిగింది

2023లో కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ సమయంలో ఇతర రాష్ట్రాల విశ్వవిద్యాలయాల్లో డిస్టెన్స్ మోడ్‌లో చదివిన అధ్యాపకుల విద్యార్హతలను ఉన్నత విద్యా మండలి పరిశీలించిన అనంతరం ప్రభుత్వం క్రమబద్ధీకరణ ఉత్తర్వులు జారీ చేసింది. కాబట్టి అప్పటి పరిశీలన, ప్రభుత్వ నిర్ణయాలు, సంబంధిత రికార్డులను పరిగణనలోకి తీసుకోకుండా మళ్లీ సాధారణ అనుమానాలు వ్యక్తం చేయడం సముచితం కాదని తెలిపారు.

టీజీపీఎస్సీ నియామక నిబంధనలు కూడా పరిగణనలోకి తీసుకోవాలి

2022లో టీజీపీఎస్సీ విడుదల చేసిన జూనియర్ లెక్చరర్ల నియామక నోటిఫికేషన్ ప్రకారం 2013కు ముందు డిస్టెన్స్ మోడ్‌లో విద్యనభ్యసించిన అభ్యర్థుల అర్హతలను నిబంధనల మేరకు పరిగణనలోకి తీసుకున్నారు. 2025లో నియమితులైన వారిలో కూడా ఇతర రాష్ట్రాల విశ్వవిద్యాలయాల్లో డిస్టెన్స్ విద్యనభ్యసించిన అభ్యర్థులు ఉన్నారు. ఒకే తరహా విద్యార్హతల విషయంలో ప్రభుత్వ నియామకాల్లో ఒక విధంగా, 2023లో క్రమబద్ధీకరించబడిన అధ్యాపకుల విషయంలో మరో విధంగా వ్యవహరించడం సమంజసం కాదని సంఘం అభిప్రాయపడింది.

ఇప్పటికే పోలీస్ వెరిఫికేషన్ మరియు డిపార్ట్మెంట్ వెరిఫికేషన్ లో విద్యార్హతలను నిరూపించుకున్న అధ్యాపకులకు న్యాయం చేయాలి

విశ్వవిద్యాలయాల గుర్తింపు, కోర్సుల చెల్లుబాటు, సర్టిఫికెట్ల నిజానిజాలు, సంబంధిత విద్యార్హతలను అవసరమైన ఆధారాలతో నిరూపించుకున్న అధ్యాపకులు అర్హులేనని TGLA స్పష్టం చేసింది. ఏవైనా నిర్దిష్టమైన సర్టిఫికెట్ సంబంధిత అభ్యంతరాలు ఉంటే వాటిని సంబంధిత వ్యక్తులకే పరిమితం చేసి నిబంధనల ప్రకారం విచారించాలి. వాటితో సంబంధం లేని మిగిలిన అర్హులైన అధ్యాపకుల ప్రొబేషన్ డిక్లరేషన్‌ను నిలిపివేయరాదని కోరింది.

సుప్రీం కోర్టులో ఉన్న K. Surekha కేసు 2023లో క్రమబద్ధీకరించబడిన అధ్యాపకులకు సంబంధం లేదు

ప్రస్తుతం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న K. Surekha కేసు ప్రత్యేకమైన వ్యక్తిగత సర్వీస్ వివాదానికి సంబంధించినది. కేసుకు సంబంధించిన వివరాల ప్రకారం, ఆమె కాంట్రాక్టు ఉద్యోగిగా ఉన్న సమయంలోనే ఉద్యోగం నుంచి తొలగించబడిన అంశంపై వివాదం ఏర్పడింది. కానీ 2023లో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం క్రమబద్ధీకరణ పొందిన జూనియర్ లెక్చరర్ల పరిస్థితి పూర్తిగా భిన్నమైనది.

అందువల్ల కాంట్రాక్టు దశలోనే తొలగింపునకు గురైన వ్యక్తికి సంబంధించిన వ్యక్తిగత వివాదాన్ని, ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా ఇప్పటికే క్రమబద్ధీకరణ పొందిన అధ్యాపకులకు ముడిపెట్టడం సమంజసం కాదు. ముఖ్యంగా తమ విద్యార్హతలను సంబంధిత ఆధారాలతో నిరూపించుకున్న అధ్యాపకుల విషయంలో ఈ కేసును సాధారణ అడ్డంకిగా చూపరాదని TGLA స్పష్టం చేసింది.

ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు గత ప్రభుత్వ రికార్డులు, ఉన్నత విద్యా మండలి పరిశీలన, టీజీపీఎస్సీ నియామక నిబంధనలు, గతంలో జరిగిన నియామకాలు, పదోన్నతుల ఆధారాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకొని, విద్యార్హతలు నిరూపించుకున్న అర్హులైన 2023 రెగ్యులరైజ్డ్ జూనియర్ లెక్చరర్లకు తక్షణమే ప్రొబేషన్ డిక్లరేషన్ చేసి, పెండింగ్ వార్షిక ఇంక్రిమెంట్లు, సీనియారిటీ, ఇతర సేవా ప్రయోజనాలు కల్పించాలని TGLA రాష్ట్ర అధ్యక్షులు యారా కుమారస్వామి, రాష్ట్ర కార్యదర్శి P. రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

"డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో చదివినంత మాత్రాన ఎవరూ అనర్హులు కారు. సంబంధిత నిబంధనలు, ఆధారాల ప్రకారం తమ విద్యార్హతలను నిరూపించుకున్న ప్రతి అధ్యాపకుడు అర్హుడే. గత ప్రభుత్వ నిర్ణయాలు, నియామకాలు, పదోన్నతుల రికార్డులను విస్మరించకుండా అర్హులైన అధ్యాపకులందరికీ న్యాయం చేయాలి. వ్యక్తిగత కేసులను వేలాది మంది అధ్యాపకుల భవిష్యత్తుకు అడ్డంకిగా మార్చకుండా, ఎలాంటి అభ్యంతరాలు లేని అధ్యాపకుల ప్రొబేషన్ డిక్లరేషన్‌ను తక్షణమే చేపట్టాలి" అని వారు స్పష్టం చేశారు.

యారా కుమారస్వామి
రాష్ట్ర అధ్యక్షులు, TGLA

P. రామచంద్రారెడ్డి
రాష్ట్ర కార్యదర్శి, TGLA

పోలవరం జెడ్పీ పీఠం ఎవరికి



■ కూటమిలో చైర్మన్ పదవిపై ఉత్కంఠ

■ జనసేన మహిళా అభ్యర్థి పేరు తెరపైకి

పోలవరం,జోర్దార్ ఏపీ స్టేట్ బ్యూరో:పోలవరం జిల్లా పరిషత్ చైర్మన్ పీఠం ఎవరిని వరిస్తుందనే అంశం జిల్లా రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. జిల్లాలోని 12 జెడ్పీటీసీ స్థానాలకు పోటీ హోరాహోరీగా సాగుతుండగా, కూటమి మెజారిటీ సాధిస్తే చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందనే చర్చ జోరందుకుంది.

కూటమి వర్గాల్లో వినిపిస్తున్న ప్రచారం ప్రకారం.. చింతూరు నుంచి జనసేన తరఫున పోటీలో ఉన్న ఓ కీలక మహిళా అభ్యర్థి పేరు జెడ్పీ చైర్మన్ రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. స్థానికంగా ప్రజల్లో ఆదరణ, క్షేత్రస్థాయిలో చురుకైన పాత్ర ఆమెకు కలిసివచ్చే అవకాశాలున్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.12 స్థానాల్లో టీడీపీ 7, జనసేన 4, బీజేపీ 1 స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. కూటమి మెజారిటీ సాధిస్తే చింతూరు మహిళా అభ్యర్థికి జెడ్పీ పీఠం దక్కే అవకాశముందనే ప్రచారం సాగుతోంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి నిర్ణయం వెలువడలేదు. ఎన్నికల ఫలితాలు, కూటమి అధిష్టానం నిర్ణయంపైనే జెడ్పీ చైర్మన్ ఎంపిక ఆధారపడి ఉంటుంది.

కుష్ఠు వ్యాధి గుర్తింపు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



■ హనుమకొండలో ఎల్‌సీడీసీ సర్వే పరిశీలన

■ 6.05 లక్షల మందికి పరీక్షలు,10 మందికి వ్యాధి నిర్ధారణ

హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:హనుమకొండ జిల్లాలో నిర్వహిస్తున్న ఎల్‌సీడీసీ (కుష్ఠు వ్యాధి గుర్తింపు) సర్వేను రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ విజయ నిర్మల క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మదన్ మోహన్ రావుతో కలిసి బోడగుట్ట, సోమిడి, లష్కర్‌సింగారం,కాజీపేట దర్గా పట్టణ ఆరోగ్య కేంద్రాలతో పాటు వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇంటింటి సర్వేను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడి సర్వే నిర్వహణ తీరును, అనుమానిత కుష్ఠు వ్యాధి లక్షణాల గుర్తింపు ప్రక్రియను పరిశీలించారు. ప్రతి ఇంటిని సందర్శించి, ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా పరీక్షించాలని, అనుమానితులను గుర్తించి వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించాలని సూచించారు.

జిల్లాలో ఇప్పటివరకు 1,50,402 గృహాలను సందర్శించి 6.05 లక్షల మందిని పరీక్షించగా, 1,200 మందిని అనుమానితులుగా గుర్తించారు. వీరిలో 10 మందికి కుష్ఠు వ్యాధి నిర్ధారణ కావడంతో చికిత్స అందించినట్లు అధికారులు తెలిపారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే అంగవైకల్యాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు.సర్వేకు ప్రజలు ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ సృజన, డాక్టర్ వివేక్ వర్ధన్, డాక్టర్ అనిత, డాక్టర్ రజా హైదర్, డాక్టర్ రహమాన్, డాక్టర్ రూబీనా, డీహెచ్ఈఓ సందెల శ్రీనివాస్, డీపీఎంఓలు రవీందర్, ఎల్లయ్య, దేవ్‌సింగ్,వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గండ్ర వెంకటరమణారెడ్డికి ఎమ్మెల్యేను విమర్శించే నైతిక హక్కు లేదు



■ ఎండీ రఫీ

మొగుళ్లపల్లి,జోర్దార్ ప్రతినిధి:మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి ప్రస్తుత భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును విమర్శించే నైతిక హక్కు లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ రఫీ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో అధికారంలో ఉన్న సమయంలో మాజీ ఎమ్మెల్యే అవినీతి, భూ కబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో ఎదిగి, అదే పార్టీని విమర్శించడం సరికాదన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ కుటుంబం వేల కోట్లు దోచుకుందని విమర్శించారు.ఎమ్మెల్యే సత్యనారాయణ రావు నాయకత్వంలో భూపాలపల్లిలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తక్కళ్లపల్లి రాజు, మండ రవీందర్, మంద సాంబయ్య, నడిగోటి రాము, రమేష్, బండి సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే ప్రభుత్వంపై పోరాటం



■ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పేరి వెంకట్‌రెడ్డి

హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వంపై పోరాటం తప్పదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పేరి వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం హుజూరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లకోసారి ప్రకటించాల్సిన పీఆర్సీని ప్రభుత్వం ఇప్పటివరకు ప్రకటించలేదని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త హెల్త్ కార్డులు ఇచ్చినా కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందడం లేదన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన హుజూరాబాద్‌కు చెందిన మహమ్మద్ ఉస్మాన్ పాషాను రాష్ట్ర అధ్యక్షుడు పేరి వెంకట్‌రెడ్డి, హుజూరాబాద్ యూనిట్ అధ్యక్షుడు గంజి జయవర్ధన్, కార్యదర్శి కోయల్‌కార్ దుర్గాజీ తదితరులు ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఉస్మాన్ పాషా తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు రిటైర్డ్ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం కుమారులు డాక్టర్ రాజమోహన్, రామ్మోహన్, రాజేంద్రప్రసాద్ తమ తండ్రి బోరుగాల మల్లయ్య జ్ఞాపకార్థం రూ.10,116 విరాళంగా అందజేశారు. సమావేశంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

మంగళవారం,
నవంబర్ 03 2026

గర్భిణులకు కొండంత అండగా
102 అమ్మ ఒడి సేవలు



■ పది నెలల్లో 3,508 ట్రిప్పులు

■ 8,639 మందికి సేవలు

భూపాలపల్లి,జోర్దార్ ప్రతినిధి:గర్భిణులు, బాలింతలకు అండగా నిలుస్తూ 102 అమ్మ ఒడి వాహనాలు భూపాలపల్లి జిల్లాలో విశేష సేవలు అందిస్తున్నాయి. 2026 జనవరి నుంచి అక్టోబర్ వరకు పది నెలల్లో 3,508 ట్రిప్పుల ద్వారా 8,639 మంది లబ్ధిదారులకు సేవలు అందించాయి. గర్భిణులను సకాలంలో ఆసుపత్రులకు చేర్చడంతో పాటు, ప్రసవం అనంతరం తల్లులు, శిశువులను సురక్షితంగా ఇళ్లకు చేర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.ముఖ్యంగా మారుమూల, గిరిజన గ్రామాల్లో రవాణా సౌకర్యాలు లేని కుటుంబాలకు ఈ సేవలు ఎంతో భరోసాగా నిలుస్తున్నాయి. అవసరమైన సమయంలో వాహనాలను అందుబాటులో ఉంచి ప్రభుత్వ ఆసుపత్రులకు తరలిస్తున్నారు. జిల్లా 102 అమ్మ ఒడి మేనేజర్ రాజు నాయక్ మాట్లాడుతూ, తల్లి, బిడ్డల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పది నెలల్లో వేలాది మందికి సేవలు అందించడం సిబ్బంది అంకితభావానికి నిదర్శనమన్నారు. ప్రతి కేసును బాధ్యతగా తీసుకుంటూ గర్భిణులకు సకాలంలో సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు.

భూపాలపల్లి వాహన కెప్టెన్ రియాజ్, చిట్యాల కెప్టెన్ సురేష్, మహాదేవ్‌పూర్ కెప్టెన్ విజేందర్ మాట్లాడుతూ..

మారుమూల ప్రాంతాల్లో గర్భిణులకు అమ్మ ఒడి సేవలు ఎంతో ఉపయోగ పడుతున్నాయని తెలిపారు. వాహనాలను పరిశుభ్రంగా ఉంచుతూ, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

భవిత కేంద్రాలతో దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా

■ ప్రత్యేక అవసరాల పిల్లలకు సమాన విద్యా అవకాశాలు కల్పించాలి

■ కలెక్టర్ సత్య శారద

వరంగల్,జోర్దార్ ప్రతినిధి:ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు భవిత కేంద్రాల ద్వారా అందించే విద్య, శిక్షణను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఆరోగ్యవంతమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.

వరంగల్‌లోని ఆకుతోట కన్వెన్షన్ హాల్లో ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు, సంబంధిత వ్యక్తులకు సమ్మిళిత విద్యపై నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహన, శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగ



పిల్లలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం సమన్వయంతో పనిచేయాలనిసూచించారు. దివ్యాంగులపై ఉన్న అపోహలు, వివక్షను తొలగించి వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని కోరారు.జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రశస్తి యాప్ ద్వారా ప్రతి పాఠశాలలో 21 రకాల వైకల్యాలకు సంబంధించి విద్యార్థులను ప్రాథమికంగా స్క్రీనింగ్ చేసి, అవసరమైన వారికి తగిన వైద్య, విద్యా సహాయం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. సమ్మిళిత విద్య సమన్వయకర్త డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో 18 మంది ప్రత్యేక ఉపాధ్యాయులు,17 మంది ఐఈఆర్‌పీలు, ముగ్గురు ఫిజియోథెరపిస్టులు సేవలందిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి సామర్థ్యం, అవసరాలకు అనుగుణంగా వ్యక్తిగత విద్యా ప్రణాళిక రూపొందించి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు.పాఠశాలకు రాలేని పిల్లలకు ఇంటి వద్దే విద్యా బోధన, అవసరమైన వారికి వీల్‌చైర్లు,ట్రైసైకిళ్లు, వినికిడి పరికరాలు వంటి సహాయక పరికరాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలో వారానికి రెండుసార్లు ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ డాక్టర్ బరుపాటి గోపి ప్రత్యేక అవసరాల పిల్లల సమస్యలు, పరిష్కారాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజా రెడ్డి,విద్యాశాఖ అధికారులు, వివిధ మండలాల ఎంఈఓలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అశ్రునయనాల మధ్య పెండ్యాల రామ్ కుమార్ అంతిమయాత్ర

■ సీనియర్ జర్నలిస్టుకు కన్నీటి వీడ్కోలు..

శోకసంద్రంలో మంథని

మంథని జోర్దార్ ప్రతినిధి:మంథని పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, మంథని ప్రెస్ క్లబ్ సీనియర్ సభ్యుడు పెండ్యాల రామ్ కుమార్ (47) అంతిమయాత్ర సోమవారం అశ్రునయనాల మధ్య సాగింది.అనారోగ్యంతో ఆయన మృతి చెందడంతో మంథని పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన పార్థివదేహాన్ని కడసారి దర్శించుకుని నివాళులర్పించేందుకు జర్నలిస్టులు, రాజకీయ, వ్యాపార, వాణిజ్య ప్రముఖులు, బంధువులు, స్నేహితులు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

ప్రధాన వీధుల గుండా అంతిమయాత్ర

రామ్ కుమార్ స్వగృహం నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర మంథని పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా గోదావరి తీరం వరకు కొనసాగింది. దారి పొడవునా 'పెండ్యాల రామ్ కుమార్ అమర్ రహే' అంటూ పలువురు చేసిన నినాదాలు మార్మోగాయి.



ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ పలువురు కన్నీటి పర్యంత మయ్యారు.

ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం

రామ్ కుమార్ విద్యార్థి దశ నుంచే సామాజిక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. అనంతరం మంథని కేంద్రంగా సుదీర్ఘకాలం వివిధ పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చారు. పేద ప్రజల గొంతుకగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారం కోసం తన కలం ద్వారా నిరంతరం కృషి చేశారు. నిజాయితీ, నిర్భయ జర్నలిజానికి ప్రతీకగా నిలిచిన ఆయన సేవలను ఈ సందర్భంగా పలువురు గుర్తుచేసుకున్నారు.

జర్నలిస్టు లోకానికి తీరని లోటు

ఒక మంచి జర్నలిస్టును, సామాజిక స్పృహ కలిగిన వ్యక్తిని కోల్పోవడం జర్నలిస్టు లోకానికి తీరని లోటని వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు మంథని ప్రెస్ క్లబ్ తరఫున ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం గోదావరి తీరంలో అంత్యక్రియలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని ప్రెస్ క్లబ్ సభ్యులతో పాటు మంథని, రామగిరి, కమాన్‌పూర్, ముత్తారం, పెద్దపల్లి, కరీంనగర్ ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు, స్థానిక ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొని పెండ్యాల రామ్ కుమార్‌కు ఘనంగా అశ్రునివాళులర్పించారు.

వీజు పేరుతో ట్రాక్టర్ల మోసం
అంతర్రాష్ట్రముఠా గుట్టురట్టు



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:రైతుల ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకుని లీజు పేరుతో ట్రాక్టర్లను మహారాష్ట్రకు తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను ఆదిలాబాద్ పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసి, మహా రాష్ట్రలోని అమరావతి,చిక్లీ ప్రాంతాల నుంచి ఆరు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు.ఫైనాన్స్ వాయిదాలు తామే చెల్లిస్తామని నమ్మించి ట్రాక్టర్లను తీసుకెళ్లి విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఒక్కో ట్రాక్టర్‌కు స్థానికంగా సహకరించిన వారికి రూ.10 వేల కమిషన్ ఇచ్చినట్లు గుర్తించామన్నారు. ఇప్పటివరకు తొమ్మిది ట్రాక్టర్లను తరలించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందని తెలిపారు.

రైతులు అపరిచిత వ్యక్తులను నమ్మి ట్రాక్టర్లను అప్పగించవద్దని ఎస్పీ సూచించారు.మీడియా సమావేశంలో ఉట్నూర్ ఏఎస్పీ ఋత్విక్ సాయి కొట్టె, సీఐ ఎం. ప్రసాద్, ఎస్ఐ ఈ.సాయన్న పాల్గొన్నారు.

బండం సరోజన రెడ్డి దశదిన కర్మ



భూపాల్ పల్లి జోర్దార్ ప్రతినిధి:కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన బండశీ సరోజన మరణం తీరని లోటు అని వడ్డేపల్లి ఉమ్మడి వరంగల్ రెడ్డి సంఘం డైరెక్టర్ ఆవుల విజయ్ కుమార్ రెడ్డి అన్నారు అనారోగ్యం తో భాధపడుతూ 11 రోజుల క్రితం మరణించిన సరోజన రెడ్డి దశదిన కర్మ గంగారం లో జరుగగా బంధు మిత్రులు పెద్ద ఎత్తున వచ్చి వారి చిత్ర పటం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మా అత్తగా ఆమె ప్రతి ఒక్కరి కష్ట సుఖాల్లో పాలు పంచుకున్నారని అనురాగానికి ఆప్యాయతకు నిదర్శనమే సరోజన రెడ్డి అన్నారు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు.గ్రామం లో అందరి ఆదరాభిమానాలు చూరగొని కలుపు గోలుగా వుండే సరోజన మరణం బాధాకరం అని దామెరకుంట ఉన్నత పాఠశాల హెచ్ ఎం సుధాకర్ అన్నారు

భర్త బాపు రెడ్డి కూతురు వినిత రెడ్డి కుమారుడు కోడలు సురేందర్ రెడ్డి సౌజన్య రెడ్డి సంఘం నేతలు ములకళ్ల తిరుపతి రెడ్డి కామిడి సతీష్ రెడ్డి పంచిక భగవాన్ రెడ్డి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు

అనంతరం అందరు సహ పంక్తి భోజనం చేసారు కుటుంబ సభ్యులు వచ్చిన బంధు మిత్రులకు రిటర్న్ గిఫ్ట్ సరోజన రెడ్డి పేరు మీద అంద చేశారు

ఉత్తీర్ణత శాతం పెంపునకు
అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

■ ఈ నెలాఖరులోగా పాఠ్యాంశాలు పూర్తి చేయాలి

■ డిసెంబర్ నుంచి పునశ్చరణ తరగతులు ప్రారంభించాలి: డీఐఈఓ దాసరి కల్పన

మంథని,జోర్దార్ ప్రతినిధి:ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించేందుకు అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని పెద్దపల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిణి దాసరి కల్పన సూచించారు. సోమవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.

విద్యార్థుల సామర్థ్యాలపై ఆరా

తనిఖీలో భాగంగా తరగతి గదులను పరిశీలించిన ఆమె విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, బోధనా పద్ధతులు, అధ్యాపకులు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నోటు పుస్తకాలను పరిశీలించి వారి విద్యా ప్రగతిని సమీక్షించారు. విద్యార్థుల హాజరును ప్రతిరోజూ కచ్చితంగా ఎఫ్ఆర్ఎస్‌లో నమోదు చేయాలని సూచించారు.

పాఠ్యాంశాల పూర్తి.. పునశ్చరణకు ప్రణాళిక

ఈ నెలాఖరులోగా నిర్దేశిత పాఠ్యాంశాలన్నీ పూర్తి చేసి, డిసెంబర్ నెల నుంచి పునశ్చరణ తరగతులు ప్రారంభించాలని ఆదేశించారు.

విద్యార్థులు ప్రతిరోజూ సకాలంలో కళాశాలకు హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ వారి చదువు, ప్రగతిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని సూచించారు.

ప్రభుత్వం కళాశాల విద్యార్థులకు యూనిఫాంలు, నోటు పుస్తకాలు, బ్యాగులు, బూట్లతో పాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం నాణ్యమైన భోజనం అందిస్తోందని తెలిపారు.

ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.

మధ్య లో చదువు మానేసే విద్యార్థుల సంఖ్యను తగ్గించి, ప్రతి ఒక్కరూ కళాశాలలో కొనసాగి ఉత్తమ ఫలితాలు సాధించేలా అధ్యాపకులు కృషి చేయాలని దాసరి కల్పన పేర్కొన్నారు.

ఈ తనిఖీలో కళాశాల ప్రిన్సిపాల్ భూక్య బాలోజీ, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రావెల్ అనుమతులకు కొత్త పోర్టల్
3 నుంచి 5 రోజుల్లోనే అనుమతులు



■ అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేసేందుకే నూతన విధానం

■ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:అక్రమ మైనింగ్‌ను అరికట్టడంతో పాటు గ్రావెల్ తవ్వకాల అనుమతుల ప్రక్రియను సులభతరం చేసేందుకు రూపొందించిన 'ఇంటిగ్రేటెడ్ గ్రావెల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' పోర్టల్‌ను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సోమవారం ప్రారంభించారు. కలెక్టరేట్‌లో పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం పోర్టల్ వివరాలను వెల్లడించారు.ఈ పోర్టల్ ద్వారా మొబైల్ నంబర్, ఓటీపీతో లాగిన్ అయి ఆధార్, భూమి వివరాలతో దరఖాస్తు చేసుకోవచ్చని, 3 నుంచి 5 రోజుల్లోనే రెవెన్యూ శాఖ పరిశీలించి అనుమతులు జారీ చేస్తుందని తెలిపారు. చెరువు మట్టి (సిల్ట్) తరలింపునకు ఇరిగేషన్ శాఖ రెండు రోజుల్లో ఎన్ఓసీ జారీ చేస్తుందన్నారు.

అనుమతి పత్రంపై ఉండే క్యూఆర్ కోడ్ ద్వారా గ్రావెల్ పరిమాణం, వాహనాల నంబర్లు, తరలింపు సమయాన్ని పర్యవేక్షించవచ్చని పేర్కొన్నారు.పోర్టల్ ద్వారా వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని గ్రామ పంచాయతీలకు ప్రోత్సాహకంగా అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఎన్. రవి, శేషాద్రి, డీఆర్ఓ శ్రీనివాస్, మైనింగ్ ఏడీ రామాచారి, సీజీజీ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతుల దీక్షకు
తాండూర్ బీసీ సంఘం మద్దతు



వికారాబాద్,జోర్దార్ ప్రతినిధి:కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్కయ్య, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న రైతుల రిలే నిరాహార దీక్ష ఆదివారం 8వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు తాండూర్ బీసీ సంఘం నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా బీసీ సంఘం నేత రాజ కుమార్ మాట్లాడుతూ.. చట్టప్రకారం రైతులకు అందాల్సిన పరిహారం మంజూరు చేయడంలో ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరమేమిటని ప్రశ్నించారు. రైతులకు రావాల్సిన పరిహారాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్కయ్య, మహేందర్, రాష్ట్ర బీసీ నాయకుడు సయ్యద్ సుక్రు, జిల్లా బీసీ నాయకుడు గడ్డం వెంకటేష్, బసవరాజ్, జోసెఫ్, వివేక్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గోక్షేత్రం ప్రారంభం సంస్కృతి
సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీక




■ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్,జోర్దార్ ప్రతినిధి:వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట మండలం వట్టి మీనపల్లి గ్రామంలో శ్రీ అదితి గోక్షేత్రం ప్రారంభోత్సవం, శ్రీ దత్తాత్రేయ స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో తెలంగాణ శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోశాలల నిర్వహణ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను భవిష్యత్ తరాలకు అందించే పవిత్రమైన కార్యక్రమమని అన్నారు. గోవు వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, పర్యావరణ పరిరక్షణకు ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు. గోక్షేత్రం గోవుల సంరక్షణకే పరిమితం కాకుండా ఆధ్యాత్మిక కేంద్రంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్వామీజీలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవంబర్ 4న జిల్లా స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్

వరంగల్,జోర్దార్ ప్రతినిధి:విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో 32వ జిల్లా స్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌ను నవంబర్ 4న ఖిలా వరంగల్‌లోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు తమ పరిశోధనా ప్రాజెక్టులను ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. ప్రతి ప్రాజెక్టు నుంచి ఒక విద్యార్థి మాత్రమే పాల్గొనాలని, ప్రాజెక్టు నివేదిక, సర్వే లాగ్‌బుక్, నాలుగు చార్టులు లేదా పోస్టర్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రాజెక్టు వివరణకు ఐదు నిమిషాలు, న్యాయనిర్ణేతలతో చర్చకు రెండు నిమిషాలు కేటాయిస్తామని తెలిపారు. నమూనాలు, ఇతర ఎగ్జిబిట్లకు అనుమతి లేదని స్పష్టం



చేశారు. గైడ్ టీచర్లు విద్యార్థులను ముందుగానే సిద్ధం చేయాలని కోరారు.

టేకు చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి

■ చికిత్స పొందుతూ కన్నుమూసిన కూలీ

(వీణవంక జోర్దార్ ప్రతినిధి)వీణవంక మండలంలోని కృష్ణంపేట గ్రామానికి చెందిన బోయినీ రాయమల్లు (55) టేకు చెట్టు కొమ్మలు కొడుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి మృతి చెందాడు. అక్టోబర్ 31న గ్రామానికి చెందిన కల్లేపల్లి మదనయ్య భూమిలో చెట్టు కొమ్మలు కొడుతుండగా కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి కరీంనగర్‌లోని హంస ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయినప్పటికీ ఆదివారం మధ్యాహ్నం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడు బోయినీ



కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

టీడీపీలో భారిగా చేరిక



చింతూరు,ఏపీ స్టేట్ జోర్దార్ బ్యూరో:చింతూరు మండలం కల్లేరు పంచాయతీ పరిధిలోని కుయుగురు గ్రామానికి చెందిన తెల్లంగుంపు, బంధంగుంపు గ్రామాల నుంచి సుమారు 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షుడు మహమ్మద్ జమాల్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు నూతనంగా చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను నాయకుల దృష్టికి తీసుకురాగా, వాటిని ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని జమాల్ ఖాన్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నూతనంగా పార్టీలో చేరిన కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి





■ మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించిన ఎంఈఓ శోభారాణి

(వీణవంక జోర్దార్ ప్రతినిధి)దివ్యాంగ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలని మండల విద్యాధికారి ఎన్. శోభారాణి అన్నారు. సోమవారం వీణవంక మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు.

ఈ సందర్భంగా సంగీత కుర్చీ, చిత్రలేఖనం, పరుగు పందెం, కప్పగంతులు తదితర పోటీలను నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ దివ్యాంగ విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం, స్వతంత్రంగా జీవించాలనే సంకల్పం పెంపొందుతుందని శోభారాణి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి, ఉపాధ్యాయులు నాగిరెడ్డి, ప్రత్యేక ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, రాజ్ కుమార్, శ్రీనివాసరాజు, వ్యాయామ ఉపాధ్యాయురాలు మౌనిక తదితరులు పాల్గొన్నారు.

నేటి సమాజంలో ఆడపిల్లలకు రక్షణ లేదు

మన సమాజం ఎంతో అభివృద్ధి సాధించింది అని సంకలు గుద్దుకుంటున్నాము. దేంట్లో అభివృద్ధి సాధించినది. సాధించిన అభివృద్ధి వల్ల ఎవరికీ లాభం జరుగుతుంది. పూర్వకాలంలో అభివృద్ధి లేని నాడే సంతోషంగా ఆడపిల్లలలు మగ వారితో సమానంగా ఆటలు ఆడుకొనేవారు. కలిసిమెలిసి జీవించేవారు. మగ వారితో పాటు అని పనులు సహాయం చేస్తూ తల్లీ దండ్రులకు చేద్దోడు వాదోడుగా ఉండేవారు. గ్రామీనా ప్రాంతాలలో అయితే ఆడపిల్లలు ఒకటవ తరగతి నుంచి ఇంటర్ వరకు గ్రామాలనుండి పట్టానాలకు వెళ్లి చుదువు కునేవారు. ఎంతో ఆప్యాయంగా, నిజాయితీ తో వరుస పెట్టి పిలుచుకొనే వారు ఆరోజుల్లో ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. ఒక ఇంట్లో తాతయ్య, నాన్నమ్మ, బాబాయ్,పిన్ని, పెద్దనాన్న, పెద్దమ్మ, నాన్న, అమ్మ, ఇలా చాలా మంది ఉండేవారు. వారి అన్వేషణ పేపకంలో ఉండేవారు కనుక చాలా క్రమశిక్షణ, పద్ధతి తో పిల్లలను పెంచేవారు. ఎక్కడ తప్పు చేయడానికి తప్పుడు ఆలోచన చేయడానికి వీలు ఉండేది కాదు.ఇంట్లో చాలా మంది ఉండటం వల్ల పిల్లల ప్రవర్తనను గమనించే వారు ఒకవేళ ఎక్కడైనా తప్పు జరిగగితే అందరు కూర్చొని పరిష్కారం చేసుకునే వారు. టెక్నాలాజీ అంటు అభివృద్ధి సాదించాలి పరుగులు పెటిందో సమాజం పతనం ప్రారంబమైంది. టెక్నాలజీ పేరుతో స్మార్ట్ ఫోన్ అందుబాటులోకి వచ్చి మనుషుల జీవితాలను తలకిందులు చేసింది. మంచి చెడులు చెప్పే వారు లేరు. కష్టాలలో ఓదార్చే వారు లేరు. స్వేచ్ఛ ఎక్కువైంది సొంత నిర్ణయాలు ఎవ్వరికి వారే తీసుకుంటున్నారు. ఇపుడు ఆడపిల్లలలు తలిదండ్రులు చెప్పిన వినే పరస్థితిలో లేరు. వారికీ నచ్చినట్లు ఇష్టం ఉన్నట్లు ఉంటున్నారు. చాలా మంది ఆడపిల్లలు చదువుల పేరుతో, ఉద్యోగాల పేరుతో కుటుంబాలకు దూరంగా ఉంటున్నారు. కారణం స్వేచ్ఛ ఒంటరిగా ఉంటే స్వేచ్ఛ ఎక్కువగా ఉంటుందని. ఆడపిల్లలలు పార్కులకు, ఓయోరూమ్‌లకు, లివింగ్ రిలేషన్ పేరుతో మగ వారితో కలిసి జీవించడానికి ఇష్ట పడుతున్నారు ఈ క్రమంలో వాళ్ళ నిర్ణయాలు తప్ప, ఒప్పా చూసుకోవడం లేదు. ప్రేమల పేరుతో కానీ ఫ్రెండ్ షిప్ పేరుతో ఆడ, మగ ఎవరి స్వార్థంతో వారు నటిస్తూ ప్రేమ ఉన్నట్లు ఇద్దరు నటిస్తున్నారు కొన్ని రోజుల తరువాత వరకు ప్రేమను ఓలక బోస్తూ శరీరకంగా ఒకట్ట వుతారు. కొన్ని రోజులకు బోర్ కొట్టిన తరువాత ఒకరి మీద మరొకరు నిందలు వేసుకుంటూ తిట్టుకుంటారు విడిపోవడానికి సిద్ధమవు తారు. లేదా ఆడైన, మగైనా చంపుకోవడానికి వెనుకడుగు వేయడం లేదు. ఈ మధ్య కాలంలో ఈ సంఘటనలు చాలా చూస్తున్నాము ఇప్పుడున కాలంలో ఆడపిల్లలకు రక్షణ లేదు. ప్రేమించకుంటే చంపేస్తున్నారు. వారి ఇండ్లలకు పోయి కాలేజీ లకు పోయి దాడులు చేస్తున్నారు. ఈ విధంగా ఆడపిల్లలను చంపేసిన సంఘటనలు చాలా ఉన్నాయి.టెక్నాలజీ అభివృద్ధి జరిగితే సమాజం మారదు మనుషుల ఆలోచన లో మార్పు జరగాలి. ప్రతి ఒకరు సమాజ మారుప్పులో అందరు సహకారం ఉండాలి. సహజీవనం, ఓయో, బాడీ మసాజ్, ట్యాటులు నియంత్రణ చేయాలి ప్రభుత్వం వీటి పైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఈ లాంటి వాటి పైన కఠిన మైన నిర్ణయాలు తీసుకోవాలి. దానితో పాటు ప్రతి ఒక్కరు బాధ్యాతాయుతంగా ప్రవర్తించాలి అప్పుడే సమాజ మార్పులో మారే అవకాశాలు ఉంటాయి. స్వాతంత్రం వచ్చిఇనేలైన సమాజం లో మార్పు రాలేదంటే మనం ఒక సారి ఆలోచన చేయాలి. దీని కొరకు ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అందరు సహకారం అందించాలి. ఇలాంటి సంఘటనలు జరిగినపుడు ప్రతిగటించాలి. ప్రతి ఒకరు సపోర్ట్ చేయాలి ఆవిధంగా చేయడం వల్ల నియంత్రించవచ్చు. టెక్నాలజీ సరిఅయిన విదంగా ఉపయోగించు కోక పోవడం ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఇలాంటి వాటిపై సోషల్ మీడియా లో అవైరనెస్ కల్పించడం వల్ల నియంత్రించవచ్చు.....



Dr. Madhusudhangoud Macharla M. A, B. Ed,
సింగోటం (గ్రా)కొల్లాపూర్
(మం)నాగర్ కర్నూల్ (జిల్లా)
509102.9908677543.

సింగరేణికి జాతీయస్థాయిలో మరో అరుదైన గుర్తింపు



■ ఐదు బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు

■ రామగుండం-3 ఆర్‌జీఓసీ-1 గనికి కూడా జాతీయ పురస్కారం

సింగరేణి భవన్,జోర్దార్ ప్రతినిధి:సింగరేణి కాలరీస్ సంస్థ జాతీయస్థాయిలో మరోసారి తన సత్తా చాటుకుంది. ఉత్తమ మైనింగ్ పద్ధతులు, కార్మిక సంక్షేమం, భద్రతా చర్యలు, పర్యావరణ పరిరక్షణలో అత్యుత్తమ ప్రమాణాలు పాటించినందుకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సింగరేణిలోని ఐదు బొగ్గు గనులు ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను దక్కించుకున్నాయి. సోమవారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌పూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే చేతుల మీదుగా సింగరేణి సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి అవార్డులను అందుకున్నారు.

అవార్డులు సాధించిన ఐదు గనులు ఇవే..

సింగరేణిలోని శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన ఆర్‌కేఎన్‌టీ, ఆర్‌కే-6 ఇంక్లైన్, సత్తుపల్లి ఏరియాలోని జేవీఆర్ ఓసీ-2, బెల్లంపల్లి ఏరియాలోని ఖైరీగూఢ ఓసీ, రామగుండం-3 ఏరియాలోని ఆర్‌జీఓసీ-1 గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించాయి. ముఖ్యంగా రామగుండం-3 ఏరియాలోని ఆర్‌జీఓసీ-1 గనికి జాతీయస్థాయిలో గుర్తింపు లభించడం ఏరియా అధికారులకు, కార్మికులకు గర్వకారణంగా నిలిచింది.కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఏటా దేశంలోని ఉత్తమ బొగ్గు గనులకు స్టార్ రేటింగ్‌లు ప్రకటిస్తుంది. గని పనితీరు, భద్రత, నిర్వహణ, కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పర్యావరణ పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాలు తదితర 84 అంశాలను ప్రాతిపదికగా తీసుకుని మూల్యాంకనం చేస్తారు. కేంద్ర బొగ్గు శాఖ పరిశీలక బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి మార్కులు కేటాయిస్తాయి. మొత్తం 100 మార్కులకు గాను 91కు పైగా మార్కులు సాధించిన గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ అందజేస్తారు.

మరిన్ని అవార్డులు సాధించాలి: సీఎండీ

ఐదు గనులకు జాతీయస్థాయి అవార్డులు రావడంపై సింగరేణి సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి హర్షం వ్యక్తం చేశారు. అవార్డులు సాధించిన గనుల యాజమాన్యాలు, అధికారులు, కార్మికులకు అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని గనులు జాతీయస్థాయిలో గుర్తింపు పొందేలా సమష్టిగా కృషి చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.



భట్టి విక్రమార్క అభినందనలు

సింగరేణిలో ఐదు గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సంస్థ అధికారులు, ఉద్యోగులు, కార్మికులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరిన్ని గనులు అత్యున్నత రేటింగ్ సాధించి రాష్ట్ర ప్రతిష్టను పెంచాలని ఆకాంక్షించారు.ఈ అవార్డుల ప్రదానోత్సవంలో బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి సనోజ్ కుమార్ ఝా, కోల్ కంప్ట్రోలర్ సతీష్ కుమార్, కోల్ ఇండియా సీఎండీ సాయిరాం, సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కె. వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్లు, వివిధ ఏరియాల అధికారులు, గనుల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

రామగుండం ఏరియా ఆసుపత్రికి కొత్త వైద్య సదుపాయం

■ రూ.60 లక్షలతో ఆరు అత్యాధునిక డయాలసిస్ యంత్రాలు ప్రారంభం

■ కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు

రామగుండం,జోర్దార్ ప్రతినిధి:సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రామగుండం ఏరియా ఆసుపత్రిలో మరో కీలక వైద్య సదుపాయం అందుబాటులోకి వచ్చింది.

సుమారు రూ.60 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆరు అత్యాధునిక డయాలసిస్ యంత్రాలను సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ సోమవారం ప్రారంభించారు.

కిడ్నీ బాధితులకు ఊరట

కొత్తగా ఆరు డయాలసిస్ యంత్రాలు అందుబాటులోకి రావడంతో కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి.

డయాలసిస్ చికిత్స కోసం ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించడంతో పాటు, నిరంతరాయంగా నాణ్యమైన వైద్య సేవలు పొందేందుకు ఈ యంత్రాలు ఉపయోగపడనున్నాయి.



కార్మికుల ఆరోగ్యానికి ప్రాధాన్యం

కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు సింగరేణి యాజమాన్యం ప్రాధాన్యత ఇస్తూ వైద్య సదుపాయాలను మెరుగుపరుస్తోంది. ఇందులో భాగంగానే భారీ వ్యయంతో అత్యాధునిక డయాలసిస్ యంత్రాలను ఏర్పాటు చేసింది.

ఈ కార్యక్రమంలో రామగుండం ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్, వైద్యులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

భవిత కేంద్రాలతో ప్రత్యేక అవసరాల పిల్లల భవిష్యత్తుకు భరోసా



■ కలెక్టర్ సత్య శారద

వరంగల్,జోర్దార్ ప్రతినిధి:ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఆత్మవిశ్వాసంతో ఉన్నత లక్ష్యాలను సాధించేలా భవిత కేంద్రాల ద్వారా నాణ్యమైన విద్య, ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. దివ్యాంగ విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.వరంగల్‌లోని ఆకుతోట కన్వెన్షన్ హాల్‌లో సమ్మిళిత విద్యపై ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు, సంబంధిత వ్యక్తులకు నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహన, శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల వివక్ష, అపోహలు తొలగించి వారికి సమాన అవకాశాలు కల్పించాలని సూచించారు.

జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రశస్తి యాప్ ద్వారా పాఠశాలల్లో 21 రకాల వైకల్యాలను ప్రాథమిక దశలోనే గుర్తించి, అవసరమైన వైద్య, విద్యా సహాయం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.జిల్లా సమన్వయకర్త డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భవిత కేంద్రాల్లో సోమవారం నుంచి శుక్రవారం వరకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని, పాఠశాలకు రాలేని పిల్లలకు ఇంటి వద్దే విద్యా సేవలు అందిస్తున్నామని తెలిపారు. సహాయక పరికరాల పంపిణీకి ప్రత్యేక శిబిరాలు, ఫిజియోథెరపీ సేవలు కూడా నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో రాజారెడ్డి, విద్యాశాఖ అధికారులు, ప్రత్యేక ఉపాధ్యాయులు, ఫిజియోథెరపిస్టులు, వివిధ మండలాల ఎంఈఓలు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఉస్మాన్ పాషాకు ఘన సన్మానం



హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన మహమ్మద్ ఉస్మాన్ పాషా ను రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హుజూరాబాద్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.సోమవారం నాడు హుజూరాబాద్ సిటీ సెంట్రల్ హాల్లో జరిగిన ఈ సన్మాన కార్యక్రమానికి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హుజూరాబాద్ యూనిట్ అధ్యక్షులు గంజి జయవర్ధన్ అధ్యక్షత వహించగా,సంఘం రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డి ముఖ్య అధితిగా హాజరయ్యారు. హుజూరాబాద్ యూనిట్ ప్రధాన కార్యదర్శి కోయల్కార్ దుర్గాజి అధితులను ఆహ్వానించారు.

సిటీ సెంట్రల్ హాల్ లో కిక్కిరిసిపోయిన రిటైర్డ్ ఉద్యోగుల సమక్షంలో ఉస్మాన్ పాషాను పలువురు శాలువాలతో,బోకెలతో అభినందించారు.

ఉస్మాన్ పాషా గతంలో పంచాయితీరాజ్ టీచర్స్ సంఘంలో మండల స్థాయి అధ్యక్షునిగా,ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా పనిచేయడంతో పాటు ఆ సంఘం రాష్ట్ర నాయకునిగా పనిచేశారు. అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హుజూరాబాద్ అధ్యక్షునిగా,కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా పనిచేసి,ఇటీవల రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శిగా ఉన్నందున ఎనికైనారు.

ప్రతి రిటైర్ ఉద్యోగి,ఫ్యామిలీ పెన్షనర్ కు ఫోన్ ద్వారా,వాట్సాప్ ద్వారా అందబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తూ, అందరితో కలుపుగోలుగ వుంటారన్న పేరు ఆయనకు ఉంది.

ఈ అభినందన సభలో రాష్ట్ర,జిల్లా నాయకులతో పాటు హుజూరాబాద్ రెవెన్యూన్ డివిజన్ పరిధిలోని యూనిట్ల ప్రతినిధులతో పాటు హుజూరాబాద్ యూనిట్ లోని ప్రాధమిక సభ్యులు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు.

హాల్ మొత్తం నిండిపోయింది.

కొందరు నిలబడే అధితుల ప్రసంగాలను వినవలసి వచ్చింది.

ఈ అభినందన సభకు నేను హాజరై చేసిన ప్రసంగంతో ఉస్మాన్ పాషాకు అభినందనలు తెలిపాను.

అక్షర క్షేత్రాల్లో అశాంతి

'రాప్తాడు' ఘాతుకంపై వ్యవస్థీకృత ప్రక్షాళన జరగాలి!

- **భద్రతా లోపాలపై 'నిఘా' నేత్రం ఏది? మృగాల సంచారానికి అడ్డుకట్ట వేసేదెవరు ?**
- **విద్యాసంస్థల రక్షణకు తీసుకోవాల్సిన అత్యవసర నివారణోపాయాలపై ప్రత్యేక విశ్లేషణ**

విద్యాసంస్థలు సంస్కారానికి, సురక్షితత్వానికి ప్రతీకలు. కానీ రాప్తాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన పాశవిక దాడి యావత్ సమాజాన్ని నివ్వెరపరిచింది. తరగతి గది అనే రక్షణ వలయంలోనే ఒక ఉన్మాది పవర్ రంపంతో చొరబడి విరుచుకుపడటం, విద్యావ్యవస్థలోని నిమ్మకు నీరెత్తిన చందనపు వైఖరిని ఎండగడుతోంది. ఈ నేపథ్యంలో, కేవలం చట్టపరమైన శిక్షలే కాకుండా, పాఠశాలల ప్రాంగణాలను సుభద్ర దుర్గాలుగా మార్చడానికి తక్షణ నివారణా చర్యలు చేపట్టడం అనివార్యం.

ఇటువంటి సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన పటిష్టమైన జాగ్రత్తలు :

ఇలాంటి దారుణ ఉదంతాలు పునరావృతం కాకుండా ఉండాలంటే విద్యాశాఖ, పోలీస్ యంత్రాంగం మరియు సమాజం ఉమ్మడిగా కింది జాగ్రత్తలు తీసుకోవాలి

కఠినమైన ప్రాంగణ ప్రవేశ నియంత్రణ: ప్రతి ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలకు తప్పనిసరిగా ఎత్తైన ప్రహరీ గోడ, కేవలం ఒకే ఒక ప్రధాన ద్వారం ఉండాలి. పాఠశాల వేళల్లో ఆ ద్వారం వద్ద అపరిచితుల వివరాలను నమోదు చేసే సందర్శకుల రిజిస్టర్ నిర్వహించాలి.

సుశిక్షితులైన రక్షణ సిబ్బంది నియామకం : పాఠశాల ప్రవేశద్వారం వద్ద కేవలం కాపలాదారులే కాకుండా, అనుమానాస్పద వస్తువులను తనిఖీ చేయగల సుశిక్షితులైన సెక్యూరిటీ గార్డులను నియమించాలి.

నిరంతర ఎలక్ట్రానిక్ నిఘా:పాఠశాల కారిడార్లు, మైదానాలు, ప్రధాన ద్వారాల వద్ద నిరంతరం పనిచేసే సీసీటీవీ కెమెరాలను అమర్చాలి. వీటి పర్యవేక్షణను స్థానిక పోలీస్ స్టేషన్ లేదా కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించాలి.

ముందస్తు హెచ్చరిక యంత్రాంగం (పానిక్ బటన్స్): ప్రతి తరగతి గదిలో లేదా ఉపాధ్యాయుల వద్ద అత్యవసర సమయాల్లో నొక్కేందుకు 'పానిక్ బటన్' సౌకర్యం కల్పించాలి. దీనివల్ల ప్రమాదం సంభవించిన వెంటనే ప్రధాన కార్యాలయానికి, పోలీసులకు అలర్ట్ వెళ్తుంది.

లింగ వివక్ష వ్యతిరేక విభాగాలు ద అంతర్గత ఫిర్యాదుల కమిటీ: ప్రతి పాఠశాలలో విద్యార్థినులు తమకు ఎదురవుతున్న వేధింపులను, అనుమానాస్పద వ్యక్తుల ప్రవర్తనను నిర్భయంగా చెప్పుకునేందుకు ఒక ప్రత్యేక డెస్క్ లేదా మహిళా ఉపాధ్యాయురాలితో కూడిన కమిటీ ఉండాలి.

మానసిక విశ్లేషణ మరియు కౌన్సిలింగ్: వికృత చేష్టలకు పాల్పడే యువత లేదా విద్యార్థుల ప్రవర్తనను ముందుగానే గుర్తించేందుకు పాఠశాలల్లో క్రమం తప్పకుండా మానసిక నిపుణులతో కౌన్సిలింగ్ సెషన్లు నిర్వహించాలి.

పునాది నుంచే మారాల్సిన వ్యవస్థ

రాప్తాడు పోలీస్ చర్యల ద్వారా నిందితుడిని అదుపులోకి తీసుకున్నప్పటికీ, అది తాత్కాలిక ఉపశమనం మాత్రమే. వ్యవస్థీకృత లోపాలను సరిదిద్దనంత కాలం ఇలాంటి ఉన్మాద ప్రవృత్తులు సమాజంలో జరగుతూనే ఉంటాయి. విద్యార్థినుల రక్షణ కేవలం కాగితాలకో, యాప్‌లకో పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ఒక అభేద్యమైన కవచంలా మారాలి. బడ్జెట్‌లో విద్యాసంస్థల మౌలిక వసతులతో పాటు 'భద్రతా వసతుల'కు కూడా సమాన ప్రాధాన్యతనిచ్చినప్పుడే, తల్లిదండ్రులు తమ పిల్లలను ధైర్యంగా బడికి పంపించగలరు..

గోవిందు నరేష్
సామాజిక విశ్లేషకులు

రైతే జీవనాధారం


అన్నదాత జాడలేక
అన్నమో రామచంద్ర
ఉన్ననాడు సోయిలేదు
ఊడినంక దిక్కులేదు

మనిషి విలువ
తెలుసుకొని
మసలుకొంటె
మంచిదంట
మనుగడకు
అది పంట

పండించే చేతిని
ప్రాణంగా చూడాలి
కష్టపడే రైతును
కళ్లలో దాచాలి

కష్టాన్ని మరిస్తే
మిగిలేది నష్టమే
కాలం కరిగాక
మిగిలేది అరిష్టమే

అజ్ఞానం ఆవేశం
అనర్థాలకు ఆరువరుసల రహదారులు
ఇరుకు మజిలికవి
చేర్చునని నేర్చుకుంటేనే
జీవితం జీవితం బాగు బాగు



కొమ్మిడి గోవర్ధన్ రెడ్డి

రొమ్ము క్యాన్సర్‌కు విజయవంతంగా చికిత్స చేస్తే మళ్లీ వస్తుందా

నిపుణులు ఏం చెబుతున్నారు..?



ప్రారంభ దశలోనే రొమ్ము క్యాన్సర్ గుర్తించి చికిత్స పొందిన మహిళలకు చికిత్స పూర్తవడం ఎంతో ఊరటనిచ్చే విషయం.

శస్త్రచికిత్సతోపాటు వైద్యులు సూచించిన ఇతర చికిత్సలను పూర్తి చేసి, పరీక్షల్లో మంచి ఫలితాలు వచ్చినప్పుడు చాలామంది తిరిగి సాధారణ జీవితాన్ని ప్రారంభిస్తారు.

అయితే చికిత్స పూర్తయిందంటే క్యాన్సర్ మళ్లీ వచ్చే అవకాశం పూర్తిగా తొలగిపోయినట్లేనా అనే సందేహం చాలామందిలో ఉంటుంది. వాస్తవానికి కొందరిలో చికిత్స తర్వాత కూడా క్యాన్సర్ తిరిగి వచ్చే ప్రమాదం కొన్ని సంవత్సరాల పాటు కొనసాగుతుంది.

అందుకే చికిత్సతోపాటు భవిష్యత్తులో క్యాన్సర్ మళ్లీ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా దృష్టి పెట్టాలి. ప్రతి మహిళ ఆరోగ్య పరిస్థితి, క్యాన్సర్ రకం, తిరిగి వచ్చే ప్రమాదం ఆధారంగా చికిత్స నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఆధునిక వైద్య విధానాలు ప్రతి ఒక్కరికీ తగిన చికిత్సను ఎంచుకునేందుకు సహాయపడుతున్నాయి.

చికిత్స తరువాత క్యాన్సర్ వస్తుందా..?

శస్త్రచికిత్స, రేడియేషన్, ఇతర మందుల చికిత్సలు ప్రారంభ దశ రొమ్ము క్యాన్సర్ నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తాయి. కణితిని తొలగించడం, శరీరంలో మిగిలి ఉండే క్యాన్సర్ కణాలను నియంత్రించడం, వ్యాధి తిరిగి వచ్చే అవకాశాన్ని తగ్గించడం వీటి ప్రధాన లక్ష్యాలు. అయినప్పటికీ కొన్నిసార్లు విజయవంతమైన చికిత్స తర్వాత కూడా క్యాన్సర్ తిరిగి వచ్చే అవకాశం ఉంటుంది. ఇది రొమ్ములో లేదా సమీప కణజాలంలో కనిపిస్తుంది.

మరికొన్ని సందర్భాల్లో శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపిస్తుంది. కొన్ని ప్రత్యేక రోగుల సమూహాల్లో క్యాన్సర్ తిరిగి వచ్చే ప్రమాదం 50 శాతం వరకు ఉన్నట్లు పరిశోధనలు వెల్లడించాయి. అయితే ఈ అంచనా ప్రతి మహిళకు వర్తించదు. ముఖ్యంగా హార్మోన్ గ్రాహకాలు పాజిటివ్‌గా ఉన్న కొన్ని రకాల రొమ్ము క్యాన్సర్లలో చికిత్స పూర్తయిన చాలా సంవత్సరాల తర్వాత కూడా తిరిగి వచ్చే అవకాశం ఉంటుంది. అందువల్ల శస్త్రచికిత్స తర్వాత కూడా హార్మోన్ చికిత్స, కీమోథెరపీ లేదా లక్ష్యిత చికిత్సలను వైద్యులు సూచిస్తారు.

అందరిలో ఒకే విధంగా ఉండదు..

రొమ్ము క్యాన్సర్ అందరిలో ఒకే విధంగా ఉండదు. కణితి పరిమాణం, దాని స్వభావం, గ్రేడ్, శోషరస గ్రంథులకు వ్యాపించిందా లేదా వంటి అంశాలు చికిత్స నిర్ణయాలను ప్రభావితం చేస్తాయి. ఒకే దశలో క్యాన్సర్ గుర్తించిన ఇద్దరు మహిళలకు కూడా వేర్వేరు చికిత్సలు అవసరమవుతాయి. క్యాన్సర్ తిరిగి వచ్చే ప్రమాదాన్ని తగ్గించడం ఎంత ముఖ్యమో, చికిత్స సమయంలో జీవన నాణ్యతను కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యం. అలసట, కీళ్ల నొప్పులు, నిద్రలేమి, వికారం, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు ఉద్యోగం, కుటుంబ బాధ్యతలు, వ్యక్తిగత జీవితంపై ప్రభావం చూపిస్తాయి. ఇలాంటి ఇబ్బందులను భరించాల్సిందేనని భావించకూడదు. అవసరాన్ని బట్టి వైద్యులు మందులు, పోషకాహార సూచనలు, వ్యాయామం, కౌన్సెలింగ్ వంటి సహాయక చికిత్సలను అందిస్తారు. తగిన రోగులకు లక్ష్యిత చికిత్సలు, శస్త్రచికిత్స తర్వాత అదనపు చికిత్సలు క్యాన్సర్ తిరిగి వచ్చే ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

జాగ్రత్తలు తప్పనిసరి..

చికిత్స పూర్తయి ఆరోగ్యంగా ఉన్నట్లు అనిపించినా వైద్యులు సూచించిన తదుపరి పరీక్షలను నిర్లక్ష్యం చేయకూడదు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల కోలుకునే ప్రక్రియను పర్యవేక్షించడంతోపాటు చికిత్స ప్రభావాలను గుర్తించవచ్చు. అవసరాన్ని బట్టి వైద్య పరీక్షలు, రొమ్ము చిత్రీకరణ పరీక్షలు నిర్వహిస్తారు. కొత్తగా లేదా నిరంతరంగా ఏవైనా లక్షణాలు కనిపిస్తే తదుపరి అపాయింట్‌మెంట్ వరకు వేచి ఉండకుండా వైద్యులలని సంప్రదించాలి. ఆ లక్షణాలు తప్పనిసరిగా క్యాన్సర్ తిరిగి వచ్చిందని అర్థం కాదు. కానీ వాటికి కారణం తెలుసుకోవడానికి వైద్య పరీక్ష అవసరం. చికిత్స పూర్తవడం ఒక ముఖ్యమైన మైలురాయి. క్యాన్సర్ తిరిగి వచ్చే ప్రమాదంపై అవగాహన, సరైన వైద్య పర్యవేక్షణ, జీవన నాణ్యతపై శ్రద్ధతో మహిళలు భవిష్యత్తు గురించి స్పష్టతతో ముందుకు సాగవచ్చు. క్యాన్సర్ మళ్లీ వస్తుందనే భయంతో జీవించడం కాదు, ఆరోగ్యంపై అవగాహనతో ధైర్యంగా జీవితాన్ని కొనసాగించడమే లక్ష్యంగా ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు

ఘనంగా ఎమ్మెల్సీ

బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు




(వీణవంక జోర్దార్ ప్రతినిధి)ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వీణవంక మండల కేంద్రంలో టపాసులు పేల్చి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

అనంతరం వారు మాట్లా డుతూ..కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, యువతకు, ప్రజలకు ప్రతి నిత్యం ప్రజా సేవలో అందుబాటులో ఉండే వ్యక్తి బల్మూరి వెంకట్ అని,రాబోయే రోజుల్లో మరిన్ని పదవులు చేపట్టి ఇలాంటి జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని ఆకా క్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం సురేందర్ రెడ్డి, గుంటి రవీందర్, అడిగొ ప్పుల వెంకన్న,గుంపుల గట్టయ్య, అల్లువెళ్లి మోహన్ రెడ్డి,మందారపు నరేష్,

వడ్డేపల్లి రాజగోపాల్, మడ్డి కిషోర్,ఎలుబాక సదయ్య, అజయ్,మందల అనిల్ రెడ్డి,గుండెటి మహేష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు ఎంతో దోహదం చేసే నవ్వు..

బలవంతంగా నవ్వకూడదు.. వెల్లడించిన పరిశోధకులు..



చిరునవ్వు ముఖానికి అందాన్ని తీసుకురావడమే కాకుండా మనసుకు ఉల్లాసాన్ని అందించి ఒత్తిడిని తగ్గించడంలోనూ సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. నవ్వడానికి ఏదైనా ప్రత్యేక కారణం కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదని, మనసు బాగాలేని సమయంలో కూడా చిరునవ్వు నవ్వేందుకు ప్రయత్నించడం వల్ల భావోద్వేగాల్లో మార్పు వస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి.

దీనినే ఫేషియల్ ఫీడ్‌బ్యాక్ హైపోథసిస్ అంటారు. 1980వ దశకంలో నిర్వహించిన ఓ పరిశోధనలో పాల్గొన్నవారిని పెదవుల మధ్య పెన్సిల్ పెట్టుకుని నవ్వుతున్నట్లు లేదా కోపంగా ఉన్నట్లు ముఖ కవళికలు ప్రదర్శించమని కోరారు. ఆ సమయంలో సరదా దృశ్యాలను చూపించారు. నవ్వుతున్న ముఖ కవళికలు ప్రదర్శించిన కొందరు ఆ దృశ్యాలను మరింత ఆస్వాదించినట్లు పరిశోధకులు గుర్తించారు. అంటే ముఖ కవళికలు మన భావోద్వేగాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఈ పరిశోధన తెలియజేస్తోంది.

ఒత్తిడి హార్మోన్లు తగ్గేందుకు..

చిరునవ్వు శరీరంలో ఒత్తిడికి సంబంధించిన హార్మోన్ అయిన కార్టిసాల్ స్థాయిలపై ప్రభావం చూపిస్తుంది. అలాగే సంతోషకరమైన భావాలకు సంబంధించిన ఎండార్ఫిన్లు, డోపమైన్, సెరోటోనిన్ వంటి మెదడు రసాయనాల పనితీరును కూడా ప్రభావితం చేస్తుంది. ఆందోళన, మానసిక కుంగుబాటుతో బాధపడేవారు చిరునవ్వును ఒక అదనపు సాధనంగా ఉపయోగించుకోవచ్చని మానసిక నిపుణులు సూచిస్తున్నారు. అయితే ఇది ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారం కాదని స్పష్టం చేస్తున్నారు.

ఒత్తిడితో కూడిన పనులు చేస్తున్నప్పుడు చిరునవ్వుతో ఉన్నవారిలో, తటస్థమైన ముఖ కవళికలతో ఉన్నవారితో పోలిస్తే, ఆ పని పూర్తయిన తర్వాత గుండె వేగం త్వరగా సాధారణ స్థితికి చేరినట్లు కొన్ని అధ్యయనాలు వెల్లడించాయి. చిరునవ్వు శరీరంలో ఒత్తిడికి సంబంధించిన ప్రతిస్పందనలను తగ్గించడంలోనూ తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

ఆ దేశం.. నవ్వుల దేశం..

అయితే చిరునవ్వును చూసే విధానం అన్ని సంస్కృతుల్లో ఒకేలా ఉండదు. అమెరికా వంటి పాశ్చాత్య దేశాల్లో సానుకూల భావోద్వేగాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారని, తూర్పు ఆసియా దేశాల్లో మాత్రం సంతోషం, బాధ వంటి భావాల మధ్య సమతుల్యతకు ప్రాధాన్యం ఉంటుందని పరిశోధకులు చెబుతున్నారు. ప్రశాంతంగా, స్వల్పంగా నవ్వడాన్ని కొందరు ఇష్టపడితే, మరికొందరు దంతాలు కనిపించేలా పెద్దగా నవ్వడాన్ని స్నేహపూర్వకంగా భావిస్తారు. అయితే తైవాన్, దక్షిణ కొరియా, జపాన్, హాంకాంగ్ వంటి ప్రాంతాల్లో నిర్వహించిన కొన్ని అధ్యయనాల్లో పెద్దగా నవ్వే ముఖ కవళికలను కొందరు భావోద్వేగ అస్థిరతకు లేదా నమ్మదగినతనానికి సంకేతంగా కూడా భావించినట్లు గుర్తించారు. థాయ్‌లాండ్‌ను చిరునవ్వుల దేశంగా పిలుస్తారు. అక్కడ చిరునవ్వుకు ప్రత్యేకమైన సాంస్కృతిక ప్రాధాన్యం ఉంది. పిల్లలు, సహోద్యోగులతో మాట్లాడేటప్పుడు చిరునవ్వు నవ్వడం గౌరవం, మర్యాద, ప్రశాంతతను తెలియజేస్తుందని భావిస్తారు. పాఠశాలల్లో కూడా పిల్లలు సంతోషంగా ఉండే వాతావరణాన్ని కల్పించేందుకు చిరునవ్వును ప్రోత్సహిస్తున్నారు.

బలవంతం వద్దు..

అయితే ప్రతి సందర్భంలోనూ నవ్వాలని ఇతరులు బలవంతం చేయడం సరైనది కాదు. ముఖ్యంగా కార్యాలయాల్లో మహిళలు తప్పనిసరిగా నవ్వుతూ ఉండాలనే అంచనాలపై గత కొంతకాలంగా చర్చ జరుగుతోంది.

కొందరు మహిళలు లేదా ఇతర వర్గాలకు చెందినవారు నవ్వకపోతే వారిని స్నేహపూర్వకంగా లేరని భావించే ధోరణి కూడా ఉంది. ఉద్యోగులు కష్టమర్లను చూసినప్పుడు తప్పనిసరిగా నవ్వాలని, పలకరించాలని కొన్ని సంస్థలు నిబంధనలు విధించడం విమర్శలకు దారితీసింది. మనస్ఫూర్తిగా, స్వచ్ఛందంగా నవ్వినప్పుడే దాని వల్ల నిజమైన మానసిక ప్రయోజనం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

బలవంతంగా నవ్వాల్సి వస్తే అది మరింత ఒత్తిడికి దారితీస్తుంది. కుటుంబ సభ్యులతో రాజకీయాలు, మతం వంటి సున్నితమైన విషయాలపై చర్చలు జరిగినప్పుడు కూడా చిరునవ్వుతో స్పందించడం వల్ల ఎదుటివారిపై మన స్పందనలో మార్పు వస్తుంది. మనపై శ్రద్ధ చూపించే, ప్రేమించే వ్యక్తితో మాట్లాడుతున్నామనే భావనతో ప్రశాంతంగా స్పందించేందుకు చిరునవ్వు తోడ్పడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు

విచారణలో తప్పు తేలినా చర్యలు తీసుకోవడంలో జాప్యమెందుకు?

ఉపాధ్యాయురాలు వీణావాణిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

ప్రజావాణి ఎదుట బాధితుల ధర్నా.. వారం రోజుల్లో చర్యలు తీసుకోవాలని డిమాండ్

జూలపల్లి, నవంబర్ 2, జోర్దార్ ప్రతినిధి:

ప్రభుత్వ ఉపాధ్యాయురాలు గుడిపాటి (ఊకంటి) వీణావాణిపై వచ్చిన ఆరోపణలపై విచారణలో తప్పులు జరిగినట్లు తేలినప్పటికీ, ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంపై నిరసన వ్యక్తమైంది. జూలపల్లి మండలం వడకాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న వీణావాణిపై చీటింగ్, ఫోర్జరీ ఆరోపణలతో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట పలువురు ధర్నా నిర్వహించారు.

విచారణ పూర్తయినా చర్యలేవీ?

సుమారు రెండేళ్ల క్రితం వీణావాణి విద్యాశాఖ అధికారులను మోసగించారనే ఆరోపణలతో జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు నిరసనకారులు తెలిపారు. ఈ ఫిర్యాదుపై మండల విద్యాధికారి విచారణ జరిపారని, ఆ విచారణలో ఆమె తప్పు చేసినట్లు, మోసపూరిత చర్యలకు పాల్పడినట్లు నిర్ధారణ అయిందని వారు పేర్కొన్నారు. అయినప్పటికీ సంబంధిత అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవడంలో జాప్యం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఫోర్జరీ పత్రాలతో ప్రభుత్వానికి నష్టం చేశారని ఆరోపణ

ఫోర్జరీ సంతకాలతో తప్పుడు పత్రాలు సృష్టించి, వాటి ఆధారంగా ప్రభుత్వ నిధులను అక్రమంగా పొందేందుకు ప్రయత్నించారని నిరసనకారులు ఆరోపించారు. నకిలీ పత్రాల వ్యవహారంపై విచారణలో తప్పులు నిర్ధారణ అయినందున చీటింగ్, ఫోర్జరీకి సంబంధించి క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వారం రోజుల్లో చర్యలు తీసుకోవాలి

ధర్నా అనంతరం సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీఓకు వినతిపత్రం సమర్పించారు. వారం రోజుల్లోగా సంబంధిత ఉపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ ధర్నాలో గొల్లపల్లి రాంరెడ్డి, పెద్దోళ్ల ఐలయ్య, కొమ్మ ఐలయ్య, దొడ్ల రాజయ్య, తీగల అశోక్, మల్లెత్తుల అంజి యాదవ్, మేరుగు కనకయ్య, ఐల నరేష్, అమరగాని వేణు, ఎల్లేష్, అమరగాని హరీష్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్ JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీత అంతం - మా పంతం

పట్టభద్రుల ఓటరు నమోదుకు 5 రోజులే గడువు

హైదరాబాద్:: మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు ఓటరు నమోదు ప్రక్రియ ముగియడానికి ఇంకా 5 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ నెల 6వ తేదీ వరకు దరఖాస్తులను (ఫారమ్-18) సమర్పించవచ్చు. ఆదివారం నాటికి ఈ రెండు నియోజకవర్గాల పరిధిలో మొత్తం 9.04 లక్షల దరఖాస్తులు అందాయి. ఇప్పటికే దీనిపై అధికారులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. మరికొన్ని రోజుల్లో గడువు ముగుస్తుండటంతో అర్హత గల వారు అప్లై చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.గణాంకాలు ఇవే!మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గంలో 4.11 లక్షల దరఖాస్తులు రాగా, అందులో 68,657 దరఖాస్తులు తుది ఓటరు జాబితా కోసం అర్హత పొందాయి. 1,672 దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. మిగిలిన 3,40,788 దరఖాస్తులు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయి. వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గంలో 4.93 లక్షల దరఖాస్తులు అందగా, 1,39,082 దరఖాస్తులు ఆమోదం పొందాయి. 7,526 తిరస్కరించారు.



అలాగే 3,47,022 దరఖాస్తులు ఇంకా పరిశీలన దశలోనే ఉన్నాయి.కొన్ని జిల్లాల్లో మంచి స్పందనఎన్నికల అధికారులు ఇప్పటికే ఈ రెండు నియోజకవర్గాల్లో గ్రాడ్యుయేట్ల ఓటరు నమోదు శాతాన్ని పెంచడంపై, అలాగే దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయడంపై దృష్టి సారించారు. వారు సంబంధిత ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, అలాగే ఇతర నియమిత అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. కొన్ని జిల్లాల్లో గ్రాడ్యుయేట్ల ఓటరు నమోదుకు మంచి స్పందన లభిస్తుండగా, మరికొన్ని ప్రాంతాల్లో స్పందన అంతంత మాత్రంగానే ఉంది. మరోవైపు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతుండటంతో బూత్ స్థాయి అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటరు నమోదు దరఖాస్తులపై తగినంత దృష్టి పెట్టడం లేదు.బీఎల్?ఓల అశ్రద్ధఅనేక చోట్ల, దరఖాస్తు దారులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమ ర్పించిన తర్వాత, దరఖాస్తు దారుడు ఉంటున్న చిరునామాను ధ్రువీకరి ంచడానికి బీఎల్‌వో స్వయంగా అక్కడికి వెళ్లాల్సి ఉం టుంది. కానీ ఈ నిబంధన ఎక్కడా పాటిం చటం లేదు. బీఎల్?వోలు దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లడం లేదు. కొన్ని సందర్భాల్లో వారు దరఖాస్తుదారులను తమ ఆధార్ కార్డు, ఫొటోను వాట్సప్ ద్వారా పంపమని అడుగుతున్నారు. లేదంటే ఏదో ఒక నిర్దిష్ట ప్రదేశానికి వచ్చి కలవమని సూచిస్తున్నారు. దీనివల్ల దరఖాస్తుదారులు అసౌకర్యానికి గురవుతున్నారు.ఎమ్మెల్సీ ఓటు నమోదుకు గడువు నవంబర్ 6న ముగుస్తుంది. నవంబర్? 25న ఓటరు ముసాయిదా జాబితాను ఎన్నికల అధికారులు విడుదల చేస్తారు. ఇక డిసెంబర్? 30 నాటికి తుది ఓటరు జాబితా విడుదలవుతుంది. నియోజకవర్గంపై సెలక్ట్? చేసుకుని ఫారమ్ 18ని ఎంచుకోండి.ఆ తర్వాత మీ గ్రాడ్యుయేట్? నియోజకవర్గాన్ని, అలాగే మీ జిల్లాను ఎంచుకోండి.మీ పేరు, ఇంటి పేరు, తండ్రి/భర్త పేరు, పుట్టిన తేదీ, లింగం వంటి వివరాలను నమోదు చేయండి.అవి నమోదు చేశాక విద్యకు సంబంధించిన వివరాలను నమోదు చేయాలి. మీరు డిగ్రీ పూర్తి చేసిన యూనివర్సిటీ పేరు, పాస్? అయిన సంవత్సరం నమోదు చేయాలి.ప్రస్తుతం మీరు నివసిస్తున్న ఇంటి నంబర్, వీధి, గ్రామం/ పట్టణం అలాగే జిల్లా వివరాలు నింపండి.ప్రస్తుతం మీకు ఉన్న అసెంబ్లీ నియోజకవర్గం ఓటరు కార్డ్? నంబర్, ఆధార్ నంబర్ వివరాలను ఎంటర్ చేయండి.మీ పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో(100 కేబీ), డిగ్రీ సర్టిఫికేట్/మెమో(200 కేబీ) కాపీలను అప్‌లోడ్ చేయండి.నోట్? చేసుకోండి లేదా ప్రింట్ తీసుకోండి. దీని ద్వారా భవిష్యత్తులో మీ అప్లికేషన్ స్టేటస్‌ను ట్రాక్ చేయవచ్చు.

బియ్యం బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు.. ట్రేడ్ లైసెన్సులు రద్దు చేస్తాం

హైదరాబాద్, అక్టోబర్ 29: బియ్యం బ్లాక్ మార్కెట్ చేసేవారికి సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బియ్యం స్మగ్లింగ్ చేసేవారిపై బైండోవర్ కేసులు బుక్ చేస్తున్నామని తెలిపారు. (గురువారం) ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ఎల్‌నినో నేపథ్యంలో బియ్యం ధరలు పెరగకుండా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. బియ్యం అక్రమ అమ్మకాలపై సమాచారంతో రైడ్స్ నిర్వహిస్తున్నామన్నారు. విజిలెన్స్ అధికా రులతో కలిసి హైదరాబాద్‌తో పాటు



వివిధ చోట్ల తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. రైస్ ఇల్లీగల్ బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.స్టాక్‌కు మించి బియ్యం నిల్వ చేస్తే కేసులు పెడతామని స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. రైస్ మిల్లర్స్, హోల్ సేలర్స్, రీటైలర్స్‌ను పిలిచి బియ్యం ధరలు తగ్గించాలని చెప్తున్నామని అన్నారు. ధరలు ఎందుకు పెరుగుతున్నాయన్న దానిపై స్టడీ చేస్తున్నామని.. బియ్యం ధరలు తగ్గించని వారిపై కేసులు తప్పవని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది అక్టోబర్ వరకు బియ్యం నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. 28 ఎల్ఎమ్‌టీ స్టాక్స్ ఉన్నాయని తెలిపారు. 25 కేజీలకు బదులు 23, 24 కేజీల రైస్ బ్యాగ్‌లను అమ్ముతున్నట్లు సమాచారం వచ్చిందని.. అలాంటి వారి ట్రేడ్ లైసెన్స్‌లను రద్దు చేస్తామని సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు.

ఓపీఎస్, సీపీఎస్ కోరుతూ.. ఓయూలో 1500 మంది నాన్ టీచింగ్ స్టాఫ్ ర్యాలీ



హైదరాబాద్ : ఉస్మానియా యూనివర్సిటీలోని నాన్ టీచింగ్ సిబ్బంది ఉద్యమిస్తోంది. సుమారు 1500 మంది బోధనేతర సిబ్బంది.. నవంబర్ 4వ తేదీన వర్సిటీలో భారీ ర్యాలీ తీయనున్నారు. వర్సిటీలో శ్రమదోపిడీ జరుగుతోందని నాన్ టీచింగ్ స్టాఫ్ జాయింట్ యాక్షన్ కమిటీ తన ప్రకటనలో ఆరోపించింది. 2001 నుంచి 2004 మధ్య నియమితులైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్న ప్రధాన డిమాండ్‌ను బోధనేతర ఉద్యోగులు వ్యక్తం చేశారు. 2004 తర్వాత నియమితులైన వారికి సీపీఎస్ పెన్షన్ విధానం ఇవ్వాలని కోరుతున్నారు. ఎన్జీవోస్, టెక్నికల్, ఎంప్లాయిస్ అసోసియేషన్లకు సంబంధించిన అన్ని ఇంటర్నల్ నోటిఫికేషన్లు ప్రమోషన్లను భర్తీ చేయాలన్నారు. ఎల్ఐసీ లింక్డ్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, ఓపీఎస్, సీపీఎస్ విధానాలను అమలు చేయాలని నాన్ టీచింగ్ ఉద్యోగులు కోరుతున్నారు. వర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీ నుంచి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసు వరకు ఉద్యోగులు ర్యాలీ తీయనున్నారు.

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో భారీగా నకిలీ నోట్లు పట్టివేత - నిందితుడు అరెస్ట్


సికింద్రాబాద్: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో భారీగా నకిలీ నోట్లు పట్టుబడిన ఘటన కలకలం రేపింది. జైపూర్ నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రలోని ముంబయికి రైలులో రూ.60 లక్షల విలువైన నకిలీ కరెన్సీ నోట్లను ఓ యువకుడు తరలిస్తున్నాడు. సికింద్రాబాద్‌లోని రైళ్లలో తనిఖీలు చేస్తున్న జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నాడు. ఆదివారం సికింద్రాబాద్ జీఆర్పీ పోలీస్ స్టేషన్‌లో రైల్వే డీఎస్పీ జావేద్, ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్ గౌడ్ కేసు వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించారు.రూ.2.20 లక్షల కమీషన్ ఆశతోరాజస్థాన్ రాష్ట్రంలోని బికానెర్ జిల్లా కల్యాణ్సర్‌కు చెందిన శివరతన్ మహియా (19)కు నకిలీ నోట్ల సరఫరాదారు ఓంప్రకాష్ (25)తో పరిచయం ఏర్పడింది. నకిలీ కరెన్సీని రవాణా చేస్తే రూ.2.20 లక్షలు ఇస్తానని ఓంప్రకాష్ చెప్పడంతో శివరతన్ ఈ పనికి అంగీకరించాడు.రైలు ప్రయాణంలో



పోలీసుల నిఘాగత నెల 28న జైపూర్ రైల్వే స్టేషన్‌లో రూ.60 లక్షల విలువైన నకిలీ నోట్లను తీసుకుని మైసూరు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరాడు. గత నెల 30న అర్ధరాత్రి హైదరాబాద్?లోని కాచిగూడకు చేరుకున్నాడు. అనంతరం అక్కడ రాత్రి బస చేశాడు. మరుసటి రోజు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు.జనరల్ బోగీలో పట్టుబడిన యువకుడుగత నెల 31న మహారాష్ట్రలోని ముంబయికి వెళ్లేందుకు ఎల్డీటీ ఎక్స్‌ప్రెస్‌లో ఎక్కాడు. ఈ క్రమంలో జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు రైళ్లలో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. జనరల్ బోగీలో ఉన్న శివరతన్ వద్ద నకిలీ కరెన్సీని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. గతంలో అతడిపై రాజస్థాన్?లో క్రిమినల్? కేసులు ఉన్నట్లుగా ప్రాథమికంగా గుర్తించారు.పరారీలో ప్రధాన సరఫరాదారుపోలీసుల విచారణలో శివరతన్ తన నేరాన్ని అంగీకరించాడు. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడిగా ఉన్న ఓం ప్రకాష్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అతడిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. ఓం ప్రకాష్?ను అరెస్టు చేసేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నకిలీ కరెన్సీ వెనుక ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

హైదరాబాద్‌లో కమ్ముకుంటున్న చిమ్మచీకట్లు - ఈ నగరానికి ఏమైంది?

హైదరాబాద్ : కాలనీలు, ముఖ్యమైన? రహదారులు అనే తేడా లేకుండా హైదరాబాద్?లో పలు ప్రాంతాల్లో చిమ్మచీకట్లు నెలకొంటున్నాయి. క్యూర్ (కోర్? అర్బన్ రీజియన్) పరిధిలోని 3 మున్సిపల్ కార్పొరేషన్లలో వీధిలైట్ల నిర్వహణకు సంబంధించిన టెండర్?ను ఆమోదించకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం, దీనికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయని మూడు కార్పొరేషన్ల మున్సిపల్ కమిషనర్లే ఈ సమస్యకు ప్రధాన కారణంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు, గంజాయి బ్యాచ్?ల ఆగడాలు, చోరీలు, దారి దోపిడీలు, ఆకతాయిల వేధింపులు వెలుగు చూస్తున్న సమస్యపై 'ఈనాడు-ఈటీవీ భారత్?' క్షేత్రస్థాయి పరిశీలన కథనం.రెండేళ్లుగా అంధకారమే హైదరా బాద్ నగరంలో 29 మే 2017 నుంచి ఏప్రిల్ 2024 వరకు కాంట్రాక్టులో భాగంగా ఎనర్జీ ఎఫీషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ వీధిలైట్ల నిర్వహణను చూసింది. టెండర్ గడువు పూర్తయ్యాక మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సర్కిళ్ల వారీగా కాంట్రాక్టర్లను నియమించుకుని అధికారులు నిర్వహణ పనులను పర్యవేక్షిస్తు న్నారు. మూడు కార్పొరేషన్ల ఏర్పాటు సమయంలో ఎలక్ట్రికల్ ఇంజినీర్లను జీహెచ్ఎంసీ తిరిగి వారి మాతృ సంస్థకు పంపింది. సివిల్ ఇంజినీర్లకు అదనపు బాధ్యతగా వీధి లైట్ల నిర్వహణను అప్పగించడంతో వారు వాటిని పూర్తిగా పట్టించుకోవడం మానేశారు. నిర్వహణ చూడటానికి అవసరమైన పరికరాల



కొనుగోలు చేయడం కూడా నిలిచిపోయింది. ఎందుకు కొనట్లేదని ఇంజినీర్లను వివరణ కోరితే, కొత్త నిర్వహణ ప్రాజెక్టు టెండరు ప్రక్రియ పూర్తయిందని చెబుతున్నారు.గంజాయి ముఠాలుసీతాఫల్‌మండి జంక్షన్? నుంచి ఇఫ్లూ(ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ) మీదుగా తార్నాక, ఓయూ రోడ్లపై ఒక్క లైటూ వెలగట్లేదు. అదే అదనుగా ఇక్కడ యువకులకు గంజాయి అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయని, తాగిన మత్తులో కొందరు రోడ్లపై వాహనాలు వెళుతున్న క్రమంలో నానా హంగామా చేస్తున్నారంటూ స్థానికులు తీవ్రంగా గగ్గోలు పెడుతున్నారు.బేగంపేట మారిగోల్డ్ హోటల్ నుంచి సత్యం సినిమా టాకీస్ వరకు, బేగంపేట ఫ్లైఓవర్? నుంచి సికింద్రాబాద్ వరకు ప్రధాన రహదారిపై ఏ మాత్రం లైట్లు వెలగట్లేదు. సుచిత్ర హైవేపై దిగి, కాలినడకన డెయిరీఫామ్ రోడ్డుకు వెళ్లే వారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నడవాల్సి వస్తోంది. సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి రోడ్డు అంధకారంగా మారింది.అశోక్‌నగర్, ముషీరాబాద్ ఎక్స్‌రోడ్డు జంక్షన్?, రాంనగర్ రహదారిలో ఆర్నెల్లుగా లైట్లు వెలగట్లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి మాదాపూర్ వరకు పూర్తిగా చీకటిగా ఉంటోంది. ఆర్టీసీ క్రాస్? రోడ్డు స్టీలు వంతెన, జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45 బ్రిడ్జి, దుర్గం చెరువు బ్రిడ్జిపైనా చీకటిగానే ఉంటోంది. హిమాయత్‌నగర్-నారాయణగూడ, వైఎంసీఏ గ్రౌండ్-కోఠి, రాణిగంజ్-సికింద్రాబాద్, బషీర్‌బాగ్, బర్కత్‌పురా, చిలకగూడ ఎక్స్‌రోడ్డు నెలల తరబడి చీకటిమయంలోనే ఉన్నాయి.9 వేల ఫిర్యాదులుజీహెచ్?ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్? కార్పొరేషన్ల పరిధిలో వీధి దీపాలపై 9 వేల ఫిర్యాదులు పెండింగులో ఉండటం పరిస్థితికి అద్దం పడుతోంది. ప్రజావాణి ఎక్స్ 'మైక్యూర్ మొబైల్ యాప్'లో వచ్చే వినతులను కూడా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కొన్ని ప్రాంతాల్లో టైమర్లు లేకపోవడంతో 24 గంటల పాటు లైట్లు వెలుగుతూనే ఉంటున్నాయి. మాన్యువల్‌గా లైట్లను వెలిగించాల్సిన ప్రాంతాలకు సంబంధించిన లైన్‌మెన్లు వెళ్లడం లేదు.

'రైతులకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలి'



చండూరు, నవంబర్ 02 : ఎల్ నినో ప్రభావం వల్ల తీవ్రమైన కరువు ఏర్పడిన నేపథ్యంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కరువు యాత్రలో భాగంగా సోమవారం చండూరు మండలం బంగారుగడ్డ గ్రామంలో ఎండిన వరి పంట పొలాలను సిపిఐ బృందం పరిశీలించింది. గ్రామంలో సుంకరి లింగయ్య శాంభవి, సుంకరి రాములు పంట పొలంను పరిశీలించిన అనంతరం సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కరువును జాతీయ విపత్తుగా గుర్తించి ప్రజలను, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చండూరు మండలంలో 28 వేల ఎకరాల పైచిలుకు పత్తి, 2 వేల 500 ఎకరాలలో వరి పంట సాగు చేయడం జరిగిందని, అదేవిధంగా బంగారుగడ్డ గ్రామంలో 2,098 ఎకరాల పత్తి పంట సాగు చేయగా వరి పంటను 168 ఎకరాలలో సాగు చేసి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది రూపాయల పెట్టుబడులుగా పెట్టిన రైతులు పంటలు చేతికందక నష్టాల పాలయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య, తీర్పారు వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి మాధవని విజయలక్ష్మి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు, బండమీది వెంకన్న, గంట రమేష్, ఇరిగి సంజీవ పల్లె శంకరయ్య, మాజీ సర్పంచులు బోయపల్లి జంగయ్య, బోయపల్లి భిక్షమయ్య, జోగు రమేష్, లింగయ్య తలారి ముత్తయ్య పాల్గొన్నారు.

కాకతీయ యూనివర్సిటీ కే-హబ్‌కు వృథా ఖర్చు..! కోట్ల భవనం నిరుపయోగం

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 2 :



కాకతీయ యూనివర్సిటీలో కోట్ల రూపాయాలు వెచ్చించి నిర్మించిన కే-హబ్ వృథాగా మారింది. మూడేళ్ల క్రితం ఎంతో ఆర్భాటంగా హడావుడిగా ముగ్గురు మంత్రులు ప్రారంభించి చేతులు దులుపుకున్నారు. కేయూ వీసీ, రిజిస్ట్రార్ కే-హబ్ పేరిట కోట్ల రూపాయాల ధనం వృథాగా ఖర్చు చేశారని విద్యార్థులు మండిపడుతున్నారు. హైదరాబాద్ తర్వాత రెండో నగరమైన కేయూలో కే-హబ్ పేరిట కోట్ల రూపాయాలు కాంట్రాక్టర్, అధికారుల చేబుల్లోకి తప్పా విద్యార్థులకు ఉపయోగపడింది లేదని వాపోతున్నారు.విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడం, యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం, స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించడం, ఉపాధి అవకాశాలకు వారిని అనుసంధానం చేయడం వంటి లక్ష్యాలతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాకతీయ యూనివర్సిటీ కే-హబ్ భవనం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఈ భవనం ప్రారంభమై మూడేళ్లు గడుస్తున్నా, ఆశించినస్థాయిలో కార్యకలాపాలు ఎందుకు ప్రారంభం కాలేదనే ప్రశ్నలు వర్సిటీ వర్గాల్లో వినిపిస్తున్నాయి. .? కోట్లాది రూపాయలతో నిర్మించిన భవనం విద్యార్థులకు ఎంతమేరకు ఉంది..? అనే ప్రశ్నలకు వర్సిటీ యంత్రాంగం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

క్యూర్ పరిధిలో ఊరిస్తున్న అదృష్టం - కొందరు లబ్ధిదారులు వెనక్కి తగ్గడంతో మళ్లీ లాటరీ తీయనున్న అధికారులు

సొంతింటి కలను నిజం చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకం కింద ఇప్పటికే ఎంతో మంది లబ్ధి పొందారు. అయితే ఈ పథ కాన్ని క్యూర్ పరిధిలోనూ అమలు చేయాలని నిర్ణయించింది. దానికి అనుగుణంగానే సన్నాహాలు చేశారు. 'ఇందిరమ్మ ఇళ్ల టవర్స్' కోసం వేలాది దరఖాస్తులు అందాయి. వీటిని పలు దశల్లో పరిశీలించి, లబ్ధిదారులను ఎంపిక చేశారు. అయితే ఎంపికైన వారిలో కొందరు ఆర్థిక కారణాలు లేదా ఇతర కారణాల వల్ల వెనక్కి తగ్గారు. దాంతో వారి స్థానంలో మరికొందరిని మళ్లీ లాటరీ తీసి ఎంపిక చేయనున్నారు.తప్పుకున్న లబ్ధిదారులు నిర్మించనున్న ఫ్లాట్ల సంఖ్యకు సరిపడా



లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికీ, డబ్బు చెల్లించే సమయంలో కొందరు తప్పుకున్నారు. మొదటి దశలో ప్రకటించిన 16 నియోజక వర్గాల్లో ఒకటి-రెండు నియోజకవర్గాలు మినహా మిగిలిన అన్నింటిలోనూ మళ్లీ లాటరీ నిర్వహిం చాల్సి వచ్చింది. నియోజకవర్గంలో నిర్మిం చనున్న 480 ఫ్లాట్ల కోసం (సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో 140 ఫ్లాట్లు) లబ్ధిదారులను ఎంపిక చేశారు.అంతేకాకుండా ప్రతి నియోజకవర్గానికి గరిష్ఠంగా 120 మందిని లాటరీ ద్వారా ఎంపిక చేసి వెయిటింగ్ లిస్ట్?లో ఉంచారు. ఇలా చేసినప్పటికీ, అనేక నియోజకవర్గాల్లో ఫ్లాట్ల కోసం ఎంపికైన వారు అనర్హులుగా తేలారు. వెయిటింగ్ లిస్టులో ఉన్నవారిని వారి స్థానంలో చేర్చినప్పటికీ, మొత్తం ఫ్లాట్లకు సరిపడా లబ్ధిదారులు లేరు. దీనివల్ల మళ్లీ లాటరీ నిర్వహించడం అనివార్య మైంది.దాదాపు అన్నీ నియోజక వర్గాల్లో లాటరీ లాటరీ ప్రక్రియ మొదలైనప్పుడు, ఖైరతాబాద్ నియోజకవర్గంలో మాత్రమే మళ్లీ లాటరీ అవసరమవుతుందని అధికారులు భావించారు. కానీ, దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఒకవేళ దరఖాస్తుదారుడు తప్పు నియోజకవర్గాన్ని ఎంచుకున్నట్లయితే వారు లాటరీలో గెలిచినప్పటికీ వారిని పరిగణన లోకి తీసుకోరు. ఒకవేళ వారు నిజంగానే అర్హు లని తేలితే వారు ప్రస్తుతం ఉంటున్న నియో జకవర్గంలో నిర్మిస్తున్న టవర్లలో ప్రాధాన్యత కల్పించాలని హౌసింగ్ బోర్డు యోచిస్తోంది. మిగిలిన ఫ్లాట్లకు ఈనెల 4న లాటప్రస్తుతం ఖైరతాబాద్‌లో లాటరీ ద్వారా కేటాయించాల్సిన ఫ్లాట్లు చాలా ఉన్నట్లు సమాచారం. (ఇన్‌స్టాల్‌మెంట్లు) చెల్లించిన వారి వివరాలను, ఖాళీగా ఉన్న ఫ్లాట్ల వివరాలను అధికారులు సేకరిం చారు. దీని ఆధారంగా, 4వ తేదీన ఆన్‌లైన్ ద్వారా లాటరీ నిర్వహించనున్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీత అంతం - మా పంతం

మంగళవారం,
నవంబర్ 03 2026

మోలినెక్స్‌కు భారీ ధర! ఎవరు ఎంతకు అమ్ముడయ్యారంటే?



కోచిలో జరిగిన మహిళల ప్రీమియర్ లీగ్ (2027 మినీ వేలంలో తొలి రౌండ్లలో పలు కీలక కొనుగోళ్లు జరిగాయి. ముఖ్యంగా యూపీ వారియర్జ్ (భారీ కొనుగోలుతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఆస్ట్రేలియా కెప్టెన్, ఎడమచేతి వాటం స్పిన్నర్ సోఫీ మోలినెక్స్ ను రూ. 1.10 కోట్లకు సొంతం చేసుకుంది. ఆమె కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (కూడా పోటీ పడింది.వేలానికి ముందు యూపీ వారియర్జ్ వద్ద రూ. 3.75 కోట్ల భారీ పర్స్ ఉంది. జట్టులో ఎనిమిది స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో అనుభవజ్ఞురాలైన మోలినెక్స్‌ను దక్కించుకోవడం జట్టుకు కీలక కొనుగోలుగా మారింది. మోలినెక్స్ రూపంలో అంతర్జాతీయ స్థాయి స్పిన్నర్‌ను జట్టులోకి తీసుకొచ్చింది.ఇక భారత బ్యాటర్ కిరణ్ నగ్వారే కూడా భారీ ధర దక్కించుకుంది. ఆమె కోసం ఢిల్లీ క్యాపిటల్స్ , ముంబై ఇండియన్స్ మధ్య పోటీ జరిగింది. చివరకు ఢిల్లీ రూ. 75 లక్షలకు నగ్వారేను సొంతం చేసుకుంది.గుజరాత్ జెయింట్స్ కూడా రెండు కీలక కొనుగోళ్లు చేసింది. వికెట్ కీపర్-బ్యాటర్ జీ. కామలిని (ను రూ. 40 లక్షలకు కొనుగోలు చేసింది. ఐర్లాండ్ ఆల్‌రౌండర్ ఓర్లా ప్రెండర్‌గాస్ట్)కు రూ. 30 లక్షలు చెల్లించింది.యూపీ వారియర్జ్ మరోసారి చురుకుగా వ్యవహరించింది. భారత స్పిన్నర్ స్నేహ్ రాణా ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్రేస్ హారిస్ లను చెరో రూ. 30 లక్షలకు దక్కించుకుంది. తర్వాత సుష్మా వర్మ ను కూడా రూ. 30 లక్షలకు కొనుగోలు చేసింది.కోచిలో జరిగిన ఈ వేలంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్ (వీబఎఫుఅ ×అఎఱుఅం), ఢిల్లీ క్యాపిటల్స్, యూపీ వారియర్జ్, గుజరాత్ జెయింట్స్ పాల్గొన్నాయి. వేలానికి ముందు మొత్తం 27 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. సుమారు 150 మంది ఆటగాళ్లు వేలం జాబితాలో ఉన్నట్లు నివేదిక పేర్కొంది.మొత్తంగా తొలి రౌండ్‌లో యూపీ వారియర్జ్ వ్యూహం ప్రత్యేకంగా నిలిచింది. మోలినెక్స్‌తో పాటు స్నేహ్ రాణా, గ్రేస్ హారిస్, సుష్మా వర్మలను దక్కించుకుంది. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ కిరణ్ నగ్వారేను సొంతం చేసుకుంది.అంతర్జాతీయ అనుభవం ఉన్న ఆటగాళ్లకు కూడా ప్రతిసారి భారీ డిమాండ్ ఉండదని ఈ వేలం మరోసారి చూపించింది. అందుబాటులో ఉన్న పర్స్, జట్టులో ఖాళీలు, అవసరాలకు అనుగుణంగా ఫ్రాంచైజీలు తమ

రూ.18 వేల జీతంతో కెరీర్ ప్రారంభం..



ఒకప్పుడు నెలకు రూ. 18,000 జీతంతో తన కెరీర్‌ను ప్రారంభించిన 26 ఏళ్ల అర్జున్ పర్మార్.. ఇప్పుడు సంవత్సరానికి సుమారు రూ. 50 లక్షలు సంపాదిస్తున్నాడు. కేవలం మూడేళ్లలోనే అతని ఆర్థిక ఆస్తులు దాదాపు రూ. 65 నుండి రూ. 75 లక్షలకు పెరిగాయి. ఈ సమయంలో అతను తన ఆదాయాన్ని పెంచుకోవడమే కాకుండా, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు, అత్యవసర నిధులు, కుటుంబ బాధ్యతలను సమతుల్యం చేసుకోవడం కూడా నేర్చుకున్నాడు.అయితే అర్జున్ ప్రయాణం కేవలం మంచి ఉద్యోగం, పెరుగుతున్న జీతం కథ మాత్రమే కాదు. ఈ కాలంలో అతను ఉద్యోగం కోల్పోయే షాక్‌ను కూడా ఎదుర్కొన్నాడు. మే 2026లో కంపెనీ ఉద్యోగల తొలగింపు సమయంలో అతను తన ఉద్యోగాన్ని కోల్పోయాడు. అయితే సుమారు రూ. 6 లక్షల అత్యవసర పొదుపు ఆ కష్టకాలంలో అతనికి సహాయపడింది. ఆ తర్వాత, సెప్టెంబర్ 2026లో అతను సుమారు రూ. 50 లక్షల వార్షిక జుజతో కొత్త ఉద్యోగంలో చేరాడు.
బాగా సంపాదించడంతో పాటు, డబ్బు ఆదా చేయడం, తెలివిగా పెట్టుబడి పెట్టడం కష్టకాలానికి సిద్ధంగా ఉండటం ప్రాముఖ్యతను అర్జున్ లైఫ్‌స్టైల్ వివరిస్తుంది. అతని ప్రయాణం, యువ ఉద్యోగ నిపుణులకు డబ్బుకు సంబంధించిన ఏడు ముఖ్యమైన పాఠాలను అందిస్తుంది.1. మీ మొదటి జీతం మీ భవిష్యత్తును నిర్ణయించనివ్వకండి:
ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం, అర్జున్ పర్మార్ మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిన్‌లో ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబానికి చెందినవాడు. అతని తండ్రి ఒక చిన్న ఎలక్ట్రికల్ వస్తువుల వ్యాపారాన్ని నడుపుతున్నారు. 2023లో తన చదువు పూర్తి చేసిన తర్వాత అతను టెక్ మహీంద్రాలో సాఫ్ట్‌వేర్ ట్రైనీ, డెవలపర్‌గా ఉద్యోగం సంపాదించాడు. అతని వార్షిక ప్యాకేజీ సుమారుగా రూ. 2.2 లక్షలు కాగా, అతను నెలకు సుమారు రూ. 18,000 జీతం సంపాదించాడు. తన కళాశాల స్నేహితులలో కొందరు అతని కంటే ఎక్కువ సంపాదిస్తున్నప్పటికీ, అతను తన మొదటి జీతం తన భవిష్యత్తును నిర్ణయించేలా అనుమతించలేదు. అతను ప్రతి నెలా తన తల్లిదండ్రులకు సుమారు 5,000 నుండి 7,000 రూపాయలు పంపేవాడు. అంతేకాకుండా, 2023 చివరిలో అతను ఒక ఇండెక్స్ ఫండ్‌లో 5,000 రూపాయలతో తన మొదటి మ్యూచువల్ ఫండ్ యాత్రని ప్రారంభించాడు.2. ఖర్చులను తగ్గించుకుంటూ ఆదాయాన్ని పెంచుకోవడంపై దృష్టి పెట్టండి:
అర్జున్‌కు అక్టోబర్ 2024లో మొదటి పెద్ద జీతం పెంపు లభించింది. టెక్ మహీంద్రాలో సుమారు 15 నెలలు పనిచేసిన తర్వాత, అతను యాక్సెంచర్‌లో చేరాడు. అక్కడ అతని వార్షిక జీతం సుమారు రూ. 12 లక్షలకు (సుమారు వి1.2 మిలియన్లు) పెరిగింది. అతని నెలసరి స్థూల జీతం సుమారు రూ. 1 లక్షకు (సుమారు వి100,000) చేరుకుంది.
ఈ సమయంలో అతను ఉజ్జయిన్ నుండి బెంగళూరుకు మారాడు. అక్కడ జీవన వ్యయాలు ఎక్కువగా ఉండేవి. అయినప్పటికీ, అతను మొదట్లో ఖరీదైన జీవనశైలికి దూరంగా ఉన్నాడు. అతను తన సహోద్యోగులతో కలిసి ఒక అపార్ట్‌మెంట్‌లో నివసిస్తూ, తన నెలవారీ ఖర్చులను రూ. 45,000 లోపు ఉంచుకున్నాడు.

ఐపీఎల్‌లో ఒక్క ఛాన్స్ ఇవ్వండి.. ఆ తర్వాత టీమిండియాకు కెప్టెన్‌గా ప్రమోషన్ కొట్టేస్తాడు..!



భారత క్రికెట్‌లో యువ ఆటగాళ్లకు అవకాశాలపై మాజీ స్టార్ ఆటగాడు యువరాజ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ముఖ్యంగా టీ20ల్లో దూకుడైన బ్యాటింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అభిషేక్ శర్మపై తన నమ్మకాన్ని వెల్లడించాడు. భవిష్యత్‌లో అభిషేక్ నాయకుడిగా ఎదిగే లక్షణాలు ఉన్నాయని యువరాజ్ అభిప్రాయపడ్డాడు. అభిషేక్ శర్మ (ూఎవ్వఅంవ్వవన శాష్ణుతీఎఖి) ప్రస్తుతం భారత టీ20 జట్టులో కీలక ఆటగాడిగా కొనసాగుతున్నాడు. అయితే ఐపీఎల్‌లో మాత్రం ఇప్పటివరకు కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టలేదు. 2026 సీజన్‌లో పాట్ కమిన్స్ (గ్రాఫ్ జబఎఎఅఅం) అందుబాటులో లేని సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఇషాన్ కిషన్ కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. దీంతో అభిషేక్ అసంతృప్తిగా ఉన్నాడని, తదుపరి సీజన్‌కు ముందే జట్టు మారే అవకాశం ఉందనే వార్తలు వచ్చాయి.
ఈ నేపథ్యంలో యువరాజ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అభిషేక్‌ను ఇప్పుడే టీమిండియా కెప్టెన్‌గా చూడటం తొందరపాటు నిర్ణయమే అయినా.. అతడిలో నాయకత్వ లక్షణాలుంగా కనిపిస్తున్నాయని యువరాజ్ చెప్పాడుముఖ్యంగా యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ అభిషేక్ ప్రోత్సహిస్తున్న తీరును యువరాజ్ ప్రశంసించాడు. మైదానంలోనే కాకుండా బయట కూడా యువ ఆటగాళ్లకు అండగా నిలుస్తూ, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నాడని చెప్పాడు. సీనియర్ ఆటగాడిగా ఇది మంచి లక్షణమని పేర్కొన్నాడు. టీమిండియాకు భవిష్యత్‌లో కెప్టెన్ కావాలంటే ముందుగా ఐపీఎల్ జట్టుకు నాయకత్వం వహించడం ఉపయోగపడుతుందని యువరాజ్ అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ కెప్టెన్సీ ద్వారా ఒత్తిడిని ఎదుర్కోవడం, ఆటగాళ్లను నడిపించడం వంటి అనుభవం వస్తుందని చెప్పాడు. అభిషేక్‌కు ఆ అవకాశం దక్కితే భవిష్యత్‌లో భారత్‌కు నాయకత్వం వహించే అవకాశాలు కూడా ఉండొచ్చని సూచించాడు.
అయితే కెప్టెన్ అవుతాడని ఇప్పుడే చెప్పడం కష్టమని యువరాజ్ స్పష్టం చేశాడు. కెప్టెన్సీ దక్కకపోయినా అభిషేక్ గొప్ప వైట్‌బాల్ క్రికెటర్‌గా ఎదుగుతాడని ధీమా వ్యక్తం చేశాడు. ఇదే సమయంలో అభిషేక్‌ను వన్డే జట్టులోకి తీసుకోవాలని యువరాజ్ బలంగా సూచించాడు. 71 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన అభిషేక్.. ఇప్పటివరకు భారత్ తరఫున వన్డే అరంగేట్రం చేయలేదు. అయితే విరాట్ కోహ్లీ (ఎఅతీఫ్ ఖశీష్ణశ్రీఅ), రోహిత్ శర్మ (=శీష్ణఖ్ శాష్ణుతీఎఖి) వంటి సీనియర్ ఆటగాళ్లు జట్టులో ఉండటంతో పోటీ తీవ్రంగా ఉందని యువరాజ్ అంగీకరించాడు.

భారీగా తగ్గిన జియో రీఛార్జ్ ధరలు.. 147కే అన్‌లిమిటెడ్ కాల్స్



మొబైల్ రీఛార్జ్ చేసుకునే ప్రతిసారీ కాలింగ్‌తో పాటు ఇంటర్నెట్ డేటాకు కూడా కలిపి పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లించాల్సి రావడం సాధారణమైపోయింది. అయితే ఇంట్లో వైఫై ఉన్నవారు, సెకండరీ సిమ్ వాడేవారు, లేదా కేవలం సాధారణ కీప్యాడ్ ఫోన్లు ఉపయోగించే వృద్ధులకు ఈ డైలీ డేటాతో పెద్దగా పనే ఉండదు. డేటా ఉపయోగించకపోయినా దానికోసం అదనంగా ఖర్చు పెట్టాల్సి వస్తుందని బాధపడే కస్టమర్ల కోసం రిలయన్స్ జియో అద్భుతమైన వాయిస్ ఓన్లీ రీఛార్జ్ ప్లాన్‌లను అందుబాటులోకి తెచ్చింది. రూ.147 నుంచి మొదలయ్యే ఈ ప్లాన్ల వివరాలు, వ్యాలిడిటీ, ప్రయోజనాలు ఇప్పుడు తెలుసుకుందాం.
రూ. 147 ప్లాన్‌తక్కువ బడ్జెట్‌లో సిమ్ యాక్టివ్‌గా ఉంచుకుంటూ మాట్లాడాలనుకునే వారికి ఇది బెస్ట్ ఆప్షన్.
వ్యాలిడిటీ: 22 రోజులు
ప్రయోజనాలు: దేశవ్యాప్తంగా ఏ నెట్‌వర్క్‌కైనా అన్‌లిమిటెడ్ కాల్స్, మొత్తం 300 ఉచిత ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. ఇందులో ఎలాంటి ఇంటర్నెట్ డేటా లభించదు.
రూ. 177 -- రూ. 196 ప్లాన్లు
నెలవారీ ప్లాన్లు కోరుకునే వారి కోసం జియో రెండు బడ్జెట్ ఆప్షన్లను అందిస్తోంది.
రూ. 177 ప్లాన్: 28 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు 300 ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి.
రూ. 196 ప్లాన్: సరిగ్గా 30 రోజుల వ్యాలిడిటీని అందిస్తుంది. అన్‌లిమిటెడ్ కాల్స్, 300 ఎస్ఎంఎస్‌లు అందుబాటుల ఉంటాయి.
రూ. 197 ప్లాన్వ్యాలిడిటీ: క్యాలెండర్ మంత్ (నెలలో 30 రోజులున్నా, 31 రోజులున్నా లేదా ఫిబ్రవరిలో 28 రోజులున్నా ఆ నెల మొత్తం వర్తిస్తుంది).ప్రయోజనాలు: అన్‌లిమిటెడ్ కాల్స్, 300 ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. తేదీల లెక్కలతో పనిలేకుండా ఒకే తేదీన రీఛార్జ్ చేసుకోవాలనుకు నే వారికి ఇది అనుకూలం.
దీర్ఘకాలిక ప్లాన్లుప్రతి నెలా రీఛార్జ్ చేసుకునే శ్రమ లేకుండా దీర్ఘకాలిక వ్యాలిడిటీ కోరుకునే కస్టమర్ల కోసం కూడా జియో ప్లాన్లు ఉన్నాయి.
రూ. 448 ప్లాన్: సుమారు 3 నెలల వ్యాలిడిటీతో అపరిమిత కాలింగ్ మరియు ఉచిత మెసేజ్‌ల ప్రయోజనాలను అందిస్తుంది.
రూ. 1,748 ప్లాన్: దాదాపు ఏడాది కాలపరిమితి పాటు వ్యాలిడిటీ ఉంటుంది. రోజూ మాట్లాడటానికి మాత్రమే ఫోన్ ఉపయోగించే వారికి ఇది అత్యంత పొదుపైన

ఆ విజయం లక్ కాదు.. విమర్శకులకు బవుమా అదిరిపోయే కౌంటర్

ఆస్ట్రేలియాపై టెస్టు సిరీస్‌ను 2-1తో గెలిచిన దక్షిణాఫ్రికా మరోసారి తన సత్తా చాటింది. ఈ విజయంతో 2025 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ విజయం అదృష్టంతో వచ్చిందంటూ విమర్శించిన వారికి దక్షిణాఫ్రికా కెప్టెన్ తెంబా బవుమా తనదైన శైలిలో సమాధానం ఇచ్చాడు.
టెస్టు క్రికెట్‌లో దక్షిణాఫ్రికా మరోసారి తన బలాన్ని నిరూపించింది. ఆస్ట్రేలియాతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకుంది. కేప్‌టౌన్‌లో జరిగిన మూడో టెస్టులో 176 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. దీంతో గత ఏడాది ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాపై సాధించిన విజయంపై వచ్చిన విమర్శలకు కూడా దక్షిణాఫ్రికాకు సమాధానం దొరికింది. 2025 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాను ఓడించి తొలి డబ్ల్యూటీసీ టైటిల్‌ను దక్షిణాఫ్రికా గెలుచుకుంది. లార్డ్స్ వేదికగా జరిగిన ఆ మ్యాచ్‌లో ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. అయితే ఆ విజయం కేవలం అదృష్టంతో వచ్చిందంటూ కొందరు విమర్శలు చేశారు.ఇప్పుడు అదే ఆస్ట్రేలియాతో మూడు టెస్టుల సిరీస్‌ను గెలవడంతో దక్షిణాఫ్రికా కెప్టెన్ తెంబా బవుమా (ఎవఎఫి ధీఫజబఎఫి) ఆ విమర్శలపై స్పందించాడు. సిరీస్‌కు ముందు తమ జట్టును ఫేవరెట్‌గా ఎవరూ భావించి ఉండకపోవచ్చని చెప్పిన బవుమా.. మూడు టెస్టుల్లో తమ ప్రదర్శన విమర్శకులకు సమాధానం ఇచ్చిందని అన్నాడు.దాదాపు 10 నెలల పాటు టెస్టు క్రికెట్‌కు దూరంగా ఉన్న తర్వాత ఆస్ట్రేలియాతో సిరీస్ ఆడిన దక్షిణాఫ్రికా.. అద్భుతంగా పుంజుకుంది. ఫలితం కంటే మూడు టెస్టుల్లో తమ ఆటతీరే ముఖ్యమని బవుమా పేర్కొన్నాడు. అదే తమకు నమ్మకాన్ని పెంచిందని చెప్పాడు. డబ్ల్యూటీసీ ఫైనల్ విజయం ఫ్లూక్ అని చెప్పిన కొందరికి తమ ప్రదర్శనతో సమాధానం ఇచ్చామని సరదాగా వ్యాఖ్యానించాడు.



ఆస్ట్రేలియాతో జరిగిన ఈ సిరీస్‌ను ఈ శతాబ్దంలో గుర్తుండిపోయే టెస్ట్ సిరీస్‌లలో ఒకటిగా బవుమా అభివర్ణించాడు. దాదాపు 10 నెలల విరామం తర్వాత 15 రోజుల పాటు సాగిన క్రికెట్ ఎంతో ఉత్కంఠగా ఉందని చెప్పాడు.ఇక 2025 డబ్ల్యూటీసీ ఫైనల్‌లో కూడా దక్షిణాఫ్రికా ఆస్ట్రేలియాపై టెస్టు సిరీస్‌ను 2-1తో గెలిచిన దక్షిణాఫ్రికా మరోసారి తన సత్తా చాటింది. ఈ విజయంతో 2025 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ విజయం అదృష్టంతో వచ్చిందంటూ విమర్శించిన వారికి దక్షిణాఫ్రికా కెప్టెన్ తెంబా బవుమా తనదైన శైలిలో సమాధానం ఇచ్చాడు.ఆస్ట్రేలియాపై అద్భుత విజయాన్ని సాధించింది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 212 పరుగులకు ఆలౌట్ కాగా.. ప్యాట్ కమిన్స్ (గ్రాఫ్ జబఎఎఅఅం) ఆరు వికెట్లతో దక్షిణాఫ్రికాను 138 పరుగులకే కట్టడి చేశాడు.రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 207 పరుగులు చేయడంతో దక్షిణాఫ్రికా ముందు 282 పరుగుల లక్ష్యం నిలిచింది. ఈ సమయంలో ఐడెన్ మార్క్రమ్ (ూఅనవఅ మ్ఖితీఎతీఖిఎ) 136 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. బవుమా కూడా గాయంతో ఇబ్బంది పడుతూ 66 పరుగులు చేశాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 147 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో దక్షిణాఫ్రికా 282/5తో లక్ష్యాన్ని ఛేదించి తొలి డబ్ల్యూటీసీ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఆ తర్వాత అదే ఆస్ట్రేలియాను టెస్ట్ సిరీస్‌లో ఓడించడం ద్వారా దక్షిణాఫ్రికా మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకుంది.

బ్యాంక్ ఖాతాను వాడకుంటే..మీ డబ్బు ఏమవుతుంది?

ఏదైనా బ్యాంకులో సేవింగ్స్ అకౌంట్ తెరిచారా? ఉద్యోగ రీత్యా కంపెనీ మారడం, మరో బ్యాంకులో ఖాతా ప్రారంభించడం లేదా ఇతర కారణాలతో పాత ఖాతాను ఉపయోగించడం మానేశారా? అయితే ఈ విషయం తప్పక తెలుసుకోవాలి. రెండేళ్లకు పైగా లావాదేవీలు జరగని సేవింగ్స్ లేదా కరెంట్ ఖాతాను బ్యాంకులు ఇన్‌ఆపరేటివ్ ఖాతాగా పరిగణిస్తాయి. అయితే, అలా మారినంత మాత్రాన ఖాతాలోని డబ్బు పోయినట్లు కాదు. ఖాతాను తిరిగి యాక్టివేట్ చేసుకోవడానికి, పదేళ్లుగా క్లెయిమ్ చేయని డిపాజిట్లను తిరిగి పొందడానికి కూడా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) నిబంధనలు ఉన్నాయి.ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం, సేవింగ్స్ లేదా కరెంట్ ఖాతాలో రెండేళ్లకు మించి కస్టమర్ లావాదేవీలు జరగకపోతే దాన్ని ఇన్‌ఆపరేటివ్ ఖాతాగా పరిగణిస్తారు. కస్టమర్ స్వయంగా చేసిన లావాదేవీలతో పాటు, ఆయన తరఫున మూడో వ్యక్తి చేసిన లావాదేవీలు కూడా ఇందులోకి వస్తాయి. అయితే, బ్యాంకు జమ చేసే వడ్డీ లేదా బ్యాంకు విధించే సర్వీస్ ఛార్జీలను సాధారణంగా కస్టమర్ జరిపిన లావాదేవీలుగా పరిగణించరు. కాబట్టి ఖాతాలో వడ్డీ జమ అవుతోందని మాత్రమే ఖాతా యాక్టివ్‌గా ఉంటుందని భావించకూడదు. ఖాతాను తిరిగి యాక్టివేట్ చేసుకోవడం ఎలా?మీ పాత బ్యాంకు ఖాతాను తిరిగి ఉపయోగించుకోవాలనుకుంటే సంబంధిత బ్యాంకును సంప్రదించాలి. అవసరమైన వవరాలను అప్‌డేట్ చేసి, ఖాతాను యాక్టివేట్ చేయాలని దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆర్‌బీఐ సూచనల ప్రకారం, ఇన్‌ఆపరేటివ్ ఖాతాల యాక్టివేషన్ కోసం ఖీజ అప్‌డేట్ సదుపాయాన్ని బ్యాంకులు హోమ్ బ్రాంచ్‌తో పాటు ఇతర బ్రాంచ్‌లలోనూ అందుబాటులో ఉంచాలి. సదుపాయం ఉన్నచోట వీడియో కస్టమర్ ఐడెంటిఫికేషన్ ప్రాసెస్ (ఎ-జఫ్రా) ద్వారా కూడా ఖీజ అప్‌డేట్ చేసుకునే అవకాశం ఉంటుంది.





పింపుల్స్ రాకుండా ఉండేందుకు ఉదయాన్నే ముఖానికి ఉమ్మి రాస్తా.

హిందీలో అగ్ర హీరోలతో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం హిందీలో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంటుంది ఈ ముద్దుగుమ్మ. అయితే వెండితెరపై ఎప్పుడూ మెరిసిపోయే నటీనటులకూ మొటిమలు వస్తాయని, తమకు కూడా ఇలాంటి సమస్యలు సాధారణమేనని ఆమె ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు. అయితే, ఎంతో మంది సెలబ్రిటీలు ఖరీదైన క్రీములు, ప్రొడక్ట్స్ వాడతారని అందరూ భావిస్తారు. కానీ, తమన్నా తన మొటిమలను తగ్గించుకోవడానికి చెప్పిన ఒక విచిత్రమైన , ఆశ్చర్యకరమైన బ్యూటీ టిప్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. మొటిమలు తగ్గించడానికి తాను ఏ ఉపాయం వాడతారని అడిగినప్పుడు, తమన్నా ఎవరూ ఊహించని విధంగా "ఉపశమనం కోసం ఉమ్మి వాడతాను" అని బదులిచ్చారు. మొదట్లో దీన్ని విన్న హోస్ట్, ఆడియన్స్ ఆశ్చర్యపోయినా, ఆమె మాత్రం తన అనుభవాన్ని ధైర్యంగా పంచుకున్నారు. ఉదయాన్నే నిద్రలేచిన వెంటనే బ్రష్ చేయకముందు నోట్లో ఉండే లాలాజలాన్ని నేరుగా మొటిమలపై రాసుకుంటానని ఆమె తెలిపారు. రాత్రి అంతా నిద్రపోయాక నోటిలో ఉండే సహజసిద్ధమైన యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఆ మొటిమలను త్వరగా ఎండిపోయేలా చేసి మాయం చేస్తాయని ఆమె పేర్కొన్నారు. అయితే, సెలబ్రిటీలు చెప్పే ఇలాంటి విచిత్రమైన హ్యాక్స్ అందరికీ వర్తిస్తాయా అంటే డెర్మటాలజిస్టులు మాత్రం భిన్నమైన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వైద్యపరంగా చూస్తే లాలాజలంలో కొన్ని ఎంజైమ్‌లు ఉన్నప్పటికీ, ఇది అందరి చర్మానికి సురక్షితం కాదని, కొన్నిసార్లు చర్మంపై బ్యాక్టీరియా పెరిగి ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏదేమైనప్పటికీ, తమన్నా చెప్పిన ఈ విచిత్రమైన బ్యూటీ హ్యాక్ మాత్రం ప్రస్తుతం నెట్టింట నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటూ ట్రెండింగ్‌లో నిలిచింది.ముంబైకి చెందిన చర్మవ్యాధి నిపుణురాలు డాక్టర్ మీనల్ ఖరే మాట్లాడుతూ, ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా వాపును తగ్గించడానికి, అధిక నూనెను సమతుల్యం



మహిళల పట్ల గౌరవం మన ఇంటి నుంచే మొదలవ్వాలి

అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన ఘటన అందరినీ ఆందోళనకు గురి చేసింది. పట్ట పగలే క్లాస్ రూమ్‌లోనే టెన్త్ విద్యార్థినిపై దుండగుడు ఎలక్ట్రిక్ రంపంతో దాడి చేయడంపై ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ఘటనలో తీవ్రంగాయపడ్డ విద్యార్థిని త్వరగా కోలుకోవాలని అందరూ కోరుకుంటున్నారు. అలాగే నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ దాడి ఘటనపై ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంత్రి నారా లోకేశ్, హోం మంత్రి అనిత తదితరులు స్పందించారు. బాధితురాలికి మెరుగైన వైద్యం చేయాలని, అలాగే నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇక ఈ దాడి ఘటనపై సినీ ప్రముఖులు కూడా స్పందిస్తున్నారు. తాజాగా హీరో మంచు మనోజ్ ఈ దాడిపై స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఒక ఎమోషనల్ పోస్ట్ షేర్ చేశాడు.'ఒక తండ్రిగా, రాప్తాడు పాఠశాలలో జరిగిన దాడి నన్ను తీవ్రంగా కలచివేసింది. ఆ ఇద్దరు బాలికలు త్వరగా, పూర్తిగా కోలుకోవాలని, వారి కుటుంబాలకు మనోధైర్యం కలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. తన స్నేహితురాలిని కాపాడటానికి ముందుకొచ్చిన ఆ బాలిక అసాధారణమైన ధైర్యాన్ని ప్రదర్శించింది. ప్రాణాలను కాపాడిన వైద్యులకు, అలాగే గ్రీన్ కారిడార్, మెరుగైన చికిత్స కోసం తరలింపును సమన్వయం చేసిన ఏపీ ప్రభుత్వానికి, పోలీసులు, వైద్య బృందాలకు కృతజ్ఞతలు. బాధిత విద్యార్థుల కోసం 20 మంది మానసిక ఆరోగ్య కౌన్సిలర్లను నియమించడం సంతోషంగా ఉంది. ఈ దుర్ఘటన వల్ల ప్రభావితమైన ప్రతి బిడ్డకు, ఉపాధ్యాయునికి కుటుంబానికి ఫుల్ సపోర్ట్ అందేలా దయచేసి చూడండి'.

మెగా డాటర్ నిహారిక కొత్త సినిమా.



టైటిల్ చాలా కొత్తగా ఉందిగా.. హీరో ఎవరంటే?నిహారిక కొణిదెల పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, మాక్సిమం సిటీ స్టూడియోస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న నూతన చిత్రం 'పాకెట్ రాకెట్స్'. ఈ సినిమాకు రుద్ర అత్రి దర్శకత్వం వహించనున్నారు. యూత్ ఫుల్ ఎంటర్టైనర్‌గా రానున్న ఈ మూవీలో త్రినాథ్ వర్మ (కమిటీ కుర్రోళ్ళు ఫేమ్) , నిర్మల్ (డెబ్యూ) హీరోలుగా... శ్రియా కొంతం (శుభం ఫేమ్) హీరోయిన్‌గా నటిస్తున్నారు. జేడీ చక్రవర్తి ముఖ్యపాత్రలో కనిపించనున్నారు. గ్యాబ్లింగ్ చుట్టూ తిరిగే ఈ సినిమాకు సంబంధించిన టైటిల్‌ని, కాన్సెప్ట్ పోస్టర్‌ని బుధవారం నాడు రివీల్ చేశారు. విదేశాల్లో చదువుకోవాలని అనుకునే ఓ కుర్రాడు, ఆ కలను సాకారం చేసుకునేందుకు గ్యాబ్లింగ్‌లోకి దిగడం, ఆ తర్వాత ఆ కుర్రాడి జీవితంలో ఎదురైన పరిస్థితుల్ని 'పాకెట్ రాకెట్స్'లో ఎంతో ఆసక్తికరంగా చూపించబోతోన్నారు. ఈ సినిమా షూటింగ్ పూర్తి అయ్యింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు మొదలయ్యాయి. త్వరలో టీజర్, రిలీజ్ డేట్ అనౌన్స్ చేయనున్నారు.ఈ చిత్రానికి ఎదురోలు రాజు కెమెరామెన్‌గా, అస్వల్ అలీ ఎడిటర్‌గా వర్క్ చేయనున్నారు. ఈ మూవీకి గ్యానీ సంగీతాన్ని అందించనున్నారు. త్వరలోనే ఈ సినిమాకి సంబంధించిన ఇతర వివరాల్ని ప్రకటించనున్నారు. ఈ సినిమాలో త్రినాథ్ వర్మ (కమిటీ కుర్రోళ్లు ఫేమ్), శ్రియా కొంతం (శుభం ఫేమ్), నిర్మల్ (డెబ్యూ హీరో), జేడీ చక్రవర్తి, శ్రీనివాస్ అవసరాల, శ్రీనివాస్ వడ్లమాని, కిరిటీ దామరాజు తదితరులు నటిస్తున్నారు.



మొదలైన రామ్ చరణ్, సుకుమార్ సినిమా.

. =జ17 ప్రాజెక్టుకు క్లాప్ కొట్టిన మెగాస్టార్ చిరంజీవి.. టాలీవుడ్ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన రంగస్థలం ఏ స్థాయిలో హిట్టయ్యిందో చెప్పక్కర్లేదు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించింది. ఇందులో సమంత కథానాయికగా నటించగా జగపతి బాబూ ప్రతి నాయకుడిగా కనిపించారు. ఇక ఈ సినిమా తర్వాత ఇప్పుడు ఈ సూపర్ హిట్ కాంబో మరోసారి రిపీట్ కాబోతుంది. వీరిద్దరి కాంబోలో వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ '=జ 17'. ఇటీవల ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించగా.. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించలేదు. తాజాగా ఈ మూవీ నవంబర్ 1న పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. బాక్సాఫీస్ వద్ద ఇండస్ట్రీ హిట్ మూవీగా నిలిచిన 'రంగస్థలం' తర్వాత ఈ క్రేజీ కాంబో మరోసారి రిపీట్ అవుతుండటంతో సినీ వర్గాల్లో , అభిమానులలో భారీ అంచనాలు నెలకొన్నాయి.

ఎక్కువ మంది చదివినవి : : 90% హిట్లు ముందే ఊహిస్తా.. కానీ ఎన్టీఆర్ సినిమాల విషయంలో సీన్ రివర్స్ అయింది.. ఎడిటర్ మార్తాండ్ కె. పూజా కార్యక్రమానికి చిత్ర యూనిట్ సభ్యులు, ప్రముఖ నిర్మాతలు హాజరయ్యారు. అలాగే ముఖ్య అతిథిగా చిరంజీవి విచ్చేశారు. చిత్రయూనిట్ శుభ ముహూర్తాన క్లాప్ కొట్టి ప్రాజెక్టును లాంఛనంగా పట్టాలెక్కించారు. ఈ సినిమా లాంచ్‌కు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. రామ్ చరణ్ -- సుకుమార్ కలయికలో సినిమా అంటేనే అంచనాలు తారాస్థాయిలో ఉంటాయి. 'రంగస్థలం' వెంకటేష్‌హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా జరిగిన ఈ పూజా కార్యక్రమానికి చిత్ర యూనిట్ సభ్యులు, ప్రముఖ నిర్మాతలు హాజరయ్యారు. అలాగే ముఖ్య అతిథిగా చిరంజీవి విచ్చేశారు. చిత్రయూనిట్ శుభ ముహూర్తాన క్లాప్ కొట్టి ప్రాజెక్టును లాంఛనంగా పట్టాలెక్కించారు. ఈ సినిమా లాంచ్‌కు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. రామ్ చరణ్ -- సుకుమార్ కలయికలో సినిమా అంటేనే అంచనాలు తారాస్థాయిలో ఉంటాయి. 'రంగస్థలం' చిత్రంలో చిట్టిబాబు పాత్రతో రామ్ చరణ్ నటనకు ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. ఇప్పుడు '=జ 17' కోసం ఈ మాస్టర్ మైండ్ డైరెక్టర్ ఎలాంటి సరికొత్త కథను సిద్ధం చేశారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఈ భారీ బడ్జెట్ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నాయి. సినిమాకు సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. రామ్ చరణ్ ప్రస్తుతం ఇతర ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉండటంతో, వాటిని పూర్తి చేసిన వెంటనే '=జ 17' రెగ్యులర్ షూటింగ్ శరవేగంగా



సీతగా సాయి పల్లవి.. రెమ్యునరేషన్ తెలిస్తే షాక్ అవ్వాల్సిందే..

సినీ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న కథానాయిక సాయి పల్లవి. గ్లామర్ పాత్రల కంటే నటనకు ప్రాధాన్యతనిస్తూ వరుస సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా తన సహజమైన నటన, డ్యాన్స్‌తో తెలుగు ప్రేక్షకులకు ఎంతో దగ్గరైంది. ఇప్పుడు ఈ నేచురల్ బ్యూటీ బాలీవుడ్‌లోనూ భారీ ప్రాజెక్టులో భాగమైంది. దర్శకుడు నితీశ్ తివారీ తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణం'లో సీతమ్మ పాత్రను పోషిస్తోంది. అయితే ఈ సినిమా కోసం సాయి పల్లవి తీసుకుంటున్న రెమ్యునరేషన్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. భారతీయ ఇతిహాసం రామాయణం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో సాయి పల్లవి సీతాదేవి పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, గ్లింప్స్‌తో ఆమె పాత్రపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమాలో రాముడిగా బాలీవుడ్ స్టార్ రణ్‌బీర్ కపూర్ నటిస్తుండగా, రావణుడిగా కన్నడ స్టార్ యశ్ కనిపించనున్నాడు. హనుమంతుడిగా సన్నీ డియోల్, లక్ష్మణుడిగా రవి దూబే నటిస్తున్నారు.భారీ తారాగణంతో ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా రూపొందిస్తున్నారు. ఈ సినిమా కోసం సాయి పల్లవి తీసుకుంటున్న పారితోషికం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తాజా మీడియా కథనాల ప్రకారం.. రెండు భాగాలకు కలిపి ఆమెకు సుమారు రూ.12 కోట్ల పారితోషికం అందుతున్నట్లు సమాచారం. అంటే ఒక్కో భాగానికి దాదాపు రూ.6 కోట్లు తీసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. సాయి పల్లవి పారితోషికంపై సోషల్ మీడియాలో, బాలీవుడ్ మీడియాలో రకరకాల వార్తలు వస్తున్నాయి. అయితే చిత్ర నిర్మాతలు కానీ, సాయి పల్లవి కానీ ఇప్పటివరకు ఈ రెమ్యునరేషన్ వివరాలను అధికారికంగా వెల్లడించలేదు.గ్లామర్ పాత్రల కంటే కథకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను సంపాదించుకుంది. 'ఫిదా' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైన సాయి పల్లవి.. ఆ తర్వాత 'పడి పడి లేచే మనసు', 'లవ్ స్టోరీ', 'శ్యామ్ సింగ రాయ్' వంటి చిత్రాలతో తన నటనను నిరూపించుకుంది. ప్రతి సినిమాలోనూ విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ అభిమానులను పెంచుకుంది. ఇటీవల

హైకూ మనల్ని ఎగ్జైట్ చేసే సిన్సియర్ లవ్ స్టోరీ.



ఏగన్, కోర్ట్ ఫేమ్ శ్రీదేవి, ఫెమినా జార్జ్ హీరో హీరోయిన్లుగా విజన్ సినిమా హౌస్ బ్యానర్‌పై రూపొందుతోన్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'హైకూ'.యువరాజ్ చిన్నసామి రచన, దర్శకత్వంలో డా. డి. అరుళానందు, మాథ్యూ అరుళానందు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్టోబర్ 23న మూవీ రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రిలీజ్ ప్రెస్‌మీట్‌కు ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్, డైరెక్టర్ రామ్ జగదీశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీదేవి మాట్లాడుతూ.. "ఈ సినిమా నా హార్ట్ కి చాలా బాగా కనెక్ట్ అయింది. ఈ సినిమా కథ వినగానే బాగా నచ్చి వెంటనే ఓకే చేశా. లవ్ లో ఉన్నా, రిలేషన్ షిప్ లో ఉన్నా, మ్యారీడ్ కపుల్ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. లవ్ ఉన్న కాంప్లికేషన్స్ మొత్తం ఈ సినిమాలో చూస్తారు. ఏగన్ డౌన్ తో ఎర్త్. ఆయనతో కలిసి పని చేయడం హ్యాప్పీగా అనిపించింది. నన్ను చాలా కూల్ గా హ్యాండిల్ చేసిన డైరెక్టర్ గారికి చాలా థ్యాంక్స్. మా టీం మొత్తం కూడా ఎంతో సహకరిస్తూ పని చేశారు. ఇది నా ఫస్ట్ డెబ్యూ. మీరంతా అక్టోబర్ 23 న థియేటర్ లో ఎంజాయ్ చేయండి"" అన్నారు.హీరో ఏగన్ మాట్లాడుతూ.. "నేను ఇండస్ట్రీకి కొత్త. హైకూ సినిమా క్లోజ్ తో మై హార్ట్. బాగా కష్టపడి సినిమా చేశాము. ఈ సినిమాపై నేను చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాను. మ్యూజిక్ డైరెక్టర్ సిద్దు కుమార్

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224